RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 01 ఏప్రిల్ 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:254

## ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున సాయం అందించిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున సాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసిన సీఎం. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ? ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరిన ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితి.ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివ.ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించిన సీఎం ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని కోరిన ట్యాంక్ బండ్ శివఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన సీఎం.శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.

## ఏపీకి జూపల్లి వార్నింగ్

హైదరాబాద్, మార్చి 31 శ్రీశైలం జలాశయం నుంచి ఏపీ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలిస్తూ విద్యుత్ ఉత్పత్తి చేయడాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. నీటి మట్టం తగ్గినప్పుడు విద్యుత్ ఉత్పత్తి చేయకూడదనే నిబంధన ఉన్నా.. ఏపీ ప్రభుత్వం దాన్ని ఉల్లంఘిస్తోందని. ఈ చర్య వల్ల తెలంగాణలో పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ఏపీ అలుసుగా తీసుకుందని.. తెలంగాణ రైతుల హక్కుల కోసం సమిష్టిగా పోరాడుతామని జూపల్లి స్పష్టం చేశారు.శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకున్నా.. ఏపీ ప్రభుత్వం అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. తెలంగాణ నీళ్లు దోచుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇవాళ గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మట్లాడిన ఆయన.. ఏపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. చంద్రబాబు సర్కార్ బరితెగించి నీటిని దోచుకుంటోందని ఆరోపించారు. తెలంగాణలోని ఖమ్మం, నల్గొండ, పాలమూరు జిల్లాల్లో సాగునీరు అందక పంటలు ఎండిపోతుంటే.. ఏపీ ప్రభుత్వం కనీసం తాగడానికి కూడా నీళ్లు లేకుండా విద్యుత్ ఉత్పత్తి పేరిట నీటిని తరలించడం అన్యాయమని ఫైరయ్యారు.జలాశయంలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నప్పుడు విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాలనే స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2012లో కూడా ఇలాగే అక్రమంగా నీటిని తరలించుకుపోయారని.. తాము ధర్నాకు దిగే వరకు ఆ దోపిడీ ఆగలేదని మంత్రి జూపల్లి విమర్శించారు. నాడు ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయించగా.. అక్రమ నీటి తరలింపును ఆపాలని కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే పంథాను అనుసరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.శ్రీశైలం నీటిలో తెలంగాణకు 64 శాతం వాటా ఉందని.. దక్షిణ తెలంగాణ రైతాంగం హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమని జూపల్లి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

## గ్రామసభల ద్వారా ప్రభుత్వ పథకాల విస్తృత ప్రచారం

### ఏప్రిల్ 2 నుంచి గ్రామసభలు
### జూన్ 2 నుంచి అమలు చేయబోతున్న కొత్త పథకాలు
### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 31:ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా







ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

## బిజెపి నేతల అహంకారానికి పరాకాష్ట

వార్తా 2 లో







## ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత.. పార్లమెంటులోకి కీలక బిల్లు.. సర్వత్రా ఉత్కంఠ

న్యూఢిల్లీ/ అమరావతి, మార్చి 31ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. బుధవారం (ఏప్రిల్ 1న) లోక్‌సభలో ఏపీ పునర్విభజన చట్టం సవరణ బిల్లు-2026 పేరుతో ఈ ప్రతిపాదిత బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర హోంశాఖ ఇప్పటికే స్పీకర్ కార్యాలయానికి సమాచారం అందించింది. రాష్ట్ర విభజన తర్వాత నెలకొన్న రాజధాని సందిగ్ధతకు ముగింపు పలికేలా, అమరావతికి రాజ్యాంగపరమైన రక్షణ కల్పించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం.ఏప్రిల్ 1న ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగే కేంద్ర కేబినెట్ భేటీలో ఈ సవరణ బిల్లుకు అధికారికంగా ఆమోదం తెలపనున్నారు. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. దీని ద్వారా ఏపీ రాజధాని అమరావతి హోదాపై ఉన్న న్యాయపరమైన, సాంకేతిక పరమైన చిక్కులు తొలగిపోయి, కేంద్రం నుంచి అందే నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు మార్గం సుగమం కానుంది.ఏపీ రాజకీయాల్లో, రాష్ట్ర అభివృద్ధిలో ఈ బిల్లు అత్యంత కీలకం కానుంది. గత కొన్నేళ్లుగా అమరావతి రాజధాని విషయంలో కొనసాగుతున్న ఉత్కంఠకు ఈ పార్లమెంటు బిల్లుతో ఒక స్పష్టత రానుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను వేగవంతం చేయడంతో ఏపీ ప్రజలు, అమరావతి రైతులు ఈ పరిణామంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ ఇటీవల రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. 2014 విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఉంటుందని పేర్కొన్నారే తప్ప, 'అమరావతి' అనే పేరును స్పష్టంగా పొందుపరచలేదు. గత ప్రభుత్వ హయాంలో తలెత్తిన 3 రాజధానుల గందరగోళం భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే, విభజన చట్టంలోనే అమరావతి పేరు ఉండాలని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం సెక్షన్ 5(2) కు సవరణ కోరుతూ చేసిన ఈ తీర్మానం కేవలం ఒక ప్రకటన మాత్రమే కాదు, అమరావతికి బలమైన చట్టపరమైన రక్షణ కల్పించే దిశగా వేసిన అడుగు.రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ఈ తీర్మానం తదుపరి చర్యల కోసం కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు పంపిస్తారు. సాధారణంగా ఇటువంటి అంశాలపై నిర్ణయం తీసుకోవడానికి సమయం పట్టినప్పటికీ, ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సమన్వయం కారణంగా ఈ ప్రక్రియ వేగవంతం కానుంది. కేంద్ర క్యాబినెట్ ఈ ప్రతిపాదనను పరిశీలించి ఆమోదం తెలిపిన తర్వాత, దీనిని ఒక సవరణ బిల్లు రూపంలో పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. లోక్‌సభ మరియు రాజ్యసభలు ఈ బిల్లును ఆమోదించి, గౌరవ రాష్ట్రపతి సంతకం చేసిన వెంటనే ఇది గెజిట్ నోటిఫికేషన్‌గా మారుతుంది.పార్లమెంట్ ఆమోదంతో 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు అధికారికంగా చేరుతుంది. దీనివల్ల అమరావతికి 'స్టాట్యూటరీ స్టేటస్' (చట్టబద్ధమైన హోదా) లభిస్తుంది. ఈ చట్టపరమైన రక్షణ వల్ల భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, పార్లమెంట్ చట్టాన్ని మార్చకుండా రాజధానిని మార్చడం సాధ్యం కాదు. ఇది అమరావతి ప్రాంత రైతులకు, అక్కడ పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలకు మరియు ప్రజలకు పెద్ద ఎత్తున భరోసాను ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూల సంకేతాలు ఇవ్వడంతో, ఈ ప్రక్రియ త్వరలోనే పూర్తి కావచ్చని అంచనా వేస్తున్నారు.

వైసీపీ స్టాండ్ ఏంటీ

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంట్ ముందుకు రావడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక మార్పులు తేనున్నాయి.ముఖ్యంగాఈ బుధవారం లోక్‌సభలో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న సమయంలో ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుసరించబోయే వ్యూహం ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన పలు బిల్లులకు మద్దతు నిలిచిన వైసీపీ, సొంత రాష్ట్ర ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అమరావతి విషయంలో ఏ అడుగు వేస్తుందన్నది రాజకీయ విశ్లేషకులకు ఒక సవాలుగా మారింది.ఇటీవలే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ చేసిన తీర్మానానికి వైసీపీ ఎమ్మెల్యేలు హాజరుకాకుండా దూరంగా ఉన్నారు. అసెంబ్లీలో ఈ తీర్మానాన్ని అధికారికంగా స్వాగతించకపోవడమే కాకుండా, ఇది కేవలం రాజకీయ డ్రామా అని ఆ పార్టీ నేతలు కొట్టిపారేస్తున్నారు. ఈ కారణంగా పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు వైసీపీ ఎంపీలు దీనిని వ్యతిరేకిస్తారా లేదా గైర్హాజరవుతారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ వ్యతిరేకిస్తే అమరావతి వ్యతిరేకి అనే ముద్ర పడే ప్రమాదం ఉంది, సమర్థిస్తే తమ పాత మూడు రాజధానుల వాదనకు తిలోదకాలు ఇచ్చినట్లవుతుంది.వైసీపీ నేతలు గత కొన్ని రోజులుగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ప్రాంతీయ సెంటిమెంట్లను రగిల్చేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే ఇతర ప్రాంతాలకు అన్యాయం జరుగుతుందనే ప్రచారాన్ని వారు గట్టిగా వినిపిస్తున్నారు. ఈ వ్యూహం ద్వారా అమరావతి బిల్లును పార్లమెంట్‌లో వ్యతిరేకించడానికి ఒక బలమైన సాకును వెతుక్కుంటున్నట్లు కనిపిస్తోంది. అయితే, కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగించే క్రమంలో నేరుగా బిల్లును వ్యతిరేకించకుండా, చర్చలో పాల్గొని తమ అభ్యంతరాలను వ్యక్తం చేసి ఓటింగ్‌కు దూరంగా ఉండే అవకాశం కూడా లేకపోలేదని అంచనా వేస్తున్నారు. రాజకీయంగా చూస్తే వైసీపీ ఇప్పుడు ఆత్మరక్షణలో పడింది. అమరావతికి చట్టబద్ధత లభిస్తే, భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా రాజధానిని మార్చడం అసాధ్యం అవుతుంది. ఇది జగన్ మోహన్ రెడ్డి ప్రతిపాదించిన వికేంద్రీకరణ సిద్ధాంతానికి గట్టి దెబ్బ. అందుకే, వైసీపీ ఈ బిల్లును పరిపాలనాపరమైన అవసరం కంటే రాజకీయ కక్ష గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. పార్లమెంట్‌లో టీడీపీ సభ్యులు దూకుడుగా వ్యవహరించడం ఖాయం కాబట్టి, వారిని ఎదుర్కోవడానికి వైసీపీ తన వికేంద్రీకరణ' అస్త్రాన్ని మళ్ళీ బయటకు తీసే అవకాశం ఉంది. అమరావతి చట్టబద్ధత బిల్లుపై వైసీపీ తీసుకునే నిర్ణయం ఆ పార్టీ భవిష్యత్తు రాజకీయ దిశను, అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ఓటర్ల మొగ్గును శాసించనుందని అంచనా వేస్తున్నారు.

ప్రజాబలం

01 ఏప్రిల్ 2026 బుధవారం

# కంగారు పెట్టించిన కగార్

ఆపరేషన్ కగార్... మావోయిస్టులను కంగారు పెట్టేసింది. ఉడుకు రక్తంతో చావంటే తెలియని భయం... వయసు మీరిన తర్వాత వారి వెన్నులో వణుకు పుట్టించింది. మావోయిజంపై ఉక్కుపాదం మోపుతామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలతో భయపెట్టింది. ఆ హెచ్చరికలను మావోయిస్టులు లైట్ తీసుకోవడంతో యాక్షన్ ప్లాన్ అమల్లోకి తెచ్చింది. ఇప్పటి వరకు ప్రభుత్వాన్ని భయపెట్టిన మావోలు.. ఇపుడు వాళ్లనే ప్రభుత్వం భయపడే స్థితికి తీసుకొచ్చింది. ఇంతకీ మన దేశంలో మావోల శకం ముగిసినట్టేనా.. వారికి నూకలు చెల్లినట్టేనా..కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఆపరేషన్ కగార్ చేపట్టిన భద్రతా బలగాలు అడవులను జల్లెడపట్టింది. కనిపించిన మావోలను కనిపించనట్టుగా మట్టుబెట్టింది. ఆపరేషన్ కగార్... సత్ఫలితాలనిచ్చింది. మావోయిస్టు ఉద్యమంలో తలపండిన ఉద్ధండులు సైతం స్వచ్ఛందలొంగుబాటుకు దారితీసింది. దీంతో ఆ ఉద్యమం కనుమరుగైపోయింది. మావోయిస్టు ఉద్యమం రక్తాక్షరాలతో చరిత్రగా నిలిచిపోయింది. ఒకటే లక్ష్యం... భారత దేశంలో మావోయిస్టు ఉద్యమాన్ని కనుమరుగు చేయాలి. ఉద్యమంలో ఉన్నవారిని జనజీవన స్రవంతిలోకి తీసుకొచ్చి కొత్త జీవితాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. దీంతో తుపాకి వీడండి.. అడవుల్లో అజ్ఞాతం లోంచి జనజీవన స్రవంతిలో కలవండి అనే పిలుపుతో వెనుకాడిన మావోయిస్టులు.ఎన్ కౌంటర్ల తర్వాత స్వచ్ఛంద నిర్ణయంతో మనసు మార్చుకున్నారు. దీంతో మంచి నిర్ణయం తీసుకుని ప్రజాజీవితంలో గడిపేందుకు సమ్మతించారు.మావోయిస్టు ఉద్యమం ఒక చరిత్ర సృష్టించింది. ఇది నిజం. ప్రజా పాలనలో ప్రజా ఉద్యమంగా పురుడుపోసుకున్న మావోయస్టుల పోరాటం ముగిసింది. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అడవుల్లో అన్నలు... పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రం వాళ్లను మోకాళ్లపై నిలబెట్టిందనే చెప్పాలి. ఈ క్రెడిట్ అంతా కేంద్ర హోం మంత్రి అమిత్ షాకే దక్కుతుంది. భద్రతా బలగాలకు ఇచ్చిన స్వేచ్ఛతో పాటు పెరిగిన టెక్నాలజీని ఉపయోగించుకొని మావోయిస్టులను అష్ట దిగ్బంధనం చేశారు. మావోయిస్టు ఉద్యమంలో సుధీర్ఘకాలం పనిచేసిన అగ్రనేతలు దేవ్‌జీ, రాజిరెడ్డి, దామోదర్ , గంగన్న లొంగుబాటుతో మావోయిస్టు ఉద్యమం ముగిసిందనే చెప్పాలి. మావోయిస్టు పార్టీ చరిత్రలోనే ఇది అత్యంత కీలక లొంగుబాటుగా చెప్పవచ్చు.. మునుపెన్నడూ లేని రీతిలో ఒకేసారి నలుగురు అగ్రనేతలు జనజీవన స్రవంతిలో కలిశారు. పార్టీ అత్యున్నత నిర్ణాయక కమిటీ అయిన పొలిట్‌బ్యూరో సభ్యుడు తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీ ఎలియాస్ కుమ్మదాదా , కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్ , తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్ , రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్న డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయారు. దేవ్‌జీ, సంగ్రామ్‌లకు రూ.25 లక్షల చొప్పున.. మిగిలిన ఇద్దరికీ రూ.20 లక్షల చొప్పున పునరావాసం చెక్కుల్ని అందించారు. రెండు నెలలుగా దేశవ్యాప్తంగా మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయారు. మావోయిస్టులు ప్రభావం ఉన్న మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విప్లవాత్మ మార్పులు చోటుచేసుకున్నాయి. మావోయిస్టుల ఆగ్రనేతలు ఒక్కొక్కరుగా... తమ అనుచరగణంతో పోలీసు ఉన్నతాధికారుల ఎదుట లొంగిపోయారు.నక్సలైట్ల ఘాతుకానికి బలైన వారిలో అత్యధికులు పోలీసులు కాగా? పోలీసులకు సమాచారం అందించారని ఇన్ ఫార్మర్లపేరుతో అమాయకులను దారుణంగా కాల్చిచంపేశారు మావోలు. ఈ దారుణాలతో ప్రభుత్వాలనే కాదు.. అడవీ ప్రాంత ప్రజానీకాన్ని మావోలు భయపెట్టారు. గ్రామాల్లో ఉన్నవారు భయపడుతూ.. నక్సలైట్లకు ఆశ్రయిం కల్పించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అన్ని సౌకర్యాలను సమకూర్చాలి. సమీప బ్యాంకులను దోపిడీ చేయడం, పారిశ్రామిక వేత్తలను, పెద్ద పెద్ద భూ స్వాములను, కాంట్రాక్టర్లను, రాజకీయ నాయకులను బెదిరించి ఆర్థిక వనరులు సమకూర్చుకునేవారు. మాటవినకుండా.. చందాలు ఇవ్వని వారిని ప్రాణాలు తీసే విషయంలో వెనుకాడేవారు కాదు. మావోయిస్టుల మాట వింటేనే జీవితం.. వ్యతిరేకిస్తే మరణమే శాసనంగా అమలుచేశారు. వరుసగా జరిగిన పరిణామాలతో మావోయిస్ట్ అగ్ర నాయకురాలు పోతుల కల్పన అలియాస్ సుజాతక్క... పొలిట్ బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్... కేంద్ర కమిటీ సభ్యులు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న... అగ్ర నాయకులంతా వరుసగా సుమారు 210 మంది మావోయిస్టులు పోలీసులకు ఆయుధాలు అప్పగించి లొంగిపోయారు. మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ తెలంగాణకు చెందినవారే. పెద్దపల్లి జిల్లాకు చెందిన ఈయన మావోయిస్ట్ ఉద్యమంలో ప్రవేశించి అంచెలంచెలుగా అగ్ర స్థానానికి చేరుకున్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల పిలుపుతో తుపాకీని పక్కనపెట్టి... అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గడగడలాడించిన మావోయిస్టు ఉద్యమం కనుమరుగైపోయింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆంక్షలు... అడవుల్లో గాలింపు చర్యలు... ఆపరేషన్ కగార్ అద్భుత ఫలితాలను ఇచ్చిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇకనుంచి అడవుల్లో తుపాకుల అలజడి వినపడదు. ఎదురు కాల్పులు జరగవు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు హెచ్చరికలుండవు.. అడవుల్లో ఎదురుకాల్పుల్లేని ప్రశాంత వాతావరణం నెలకొల్పాలనుకున్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరిందనే అభిప్రాయం పోలీసుల్లో వ్యక్తమవుతోంది.

## గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31 :** ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31 : ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభలు/వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు,వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే గ్రామసభలు/వార్డు సభల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రణాళిక ప్రకారం గ్రామసభలు/వార్డు సభలు నిర్వహించాలని,ఈ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామసభలు/వార్డు సభలు మొదటగా తెలంగాణ గీతంతో ప్రారంభించి,సంబంధిత సర్పంచులు, కౌన్సిలర్లు/కార్పొరేటర్ల ప్రారంభ ఉపన్యాసం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించాలని తెలిపారు. గ్రామసభలు/వార్డు సభలలో సంబంధిత గ్రామ/వార్డు ప్రజలకి రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.రైతు భరోసా, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించాలని తెలిపారు.అర్హులైన వారికి పథకాలను అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. సభలలో ప్రజలతో మాట్లాడించాలని,గ్రామసభల కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభించే ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అల్పాహార పథకం,మధ్యాహ్న భోజన పథకాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. సాంస్కృతిక శాఖ ద్వారా ప్రతి జిల్లాలో కళాకారులు అందుబాటులో ఉన్నారని, వారి ద్వారా ప్రచారం నిర్వహించేందుకు కార్యాచరణరూపొందించుకోవాలని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఇకపై మ్యానువల్ టోకెన్ల జారీ ఉండదని, ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇసుక రవాణాను ఆన్ లైన్ ద్వారా నిర్వహించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు/వార్డు సభల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని,సంబంధిత ప్రత్యేక అధికారులు,మున్సిపల్ కమిషనర్ల ద్వారా సభలు నిర్వహించే ప్రాంతాలలో ఫ్లెక్సీలు/బ్యానర్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం కొరకు ఆడియో సిస్టం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక ఏర్పాట్లు, త్రాగునీరు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.గ్రామసభలు/వార్డు సభలలో స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ ఉత్తమ సేవలు అందించాలి.

### కలెక్టర్ గరిమ అగ్రవాల్.

పారిశుధ్య పనులు నిత్యం చేయించాలి.

పన్నులు 100 శాతం వసూలు చేయించాలి.

సిరిసిల్ల మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ హాజరు





**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -31 (ప్రజాబలం ప్రతినిధి)**సిరిసిల్ల నూతన మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. సిరిసిల్ల మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులందరికీ అభినందనలు తెలియజేసారు.బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపాలిటీకి చెందిన ఖాళీగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గదులు అద్దెకు ఇచ్చేందుకు మరోసారి టెండర్లు పిలువాలని ఆదేశించారు.ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. పార్క్ లు, వైకుంఠధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. కొత్త చెరువులో మరమ్మత్తు పనులు వేగంగా చేయించాలని, ప్రజలు, పిల్లలు వచ్చేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహిం చాలని, ఏబీసీ కేంద్రం వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. సిరిసిల్ల ఖ్యాతి చాటేలా రగుడు జంక్షన్ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, త్వరలోనే వినియోగంలోకి రానున్నదని వెల్లడించారు. అమృత్ పథకం కింద తాగునీటి సమస్యకు పరిష్కారం రానున్నదని వివరించారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ దార్ల సందీప్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేతల అహంకారానికి పరాకాష్ట

ఉద్యమ నేతపై అనుచిత వ్యాఖ్య లా బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

బిజెపి కేంద్రమంత్రులను తెలంగాణలో తిరుగనివ్వం

నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి వద్ద దిష్టిబొమ్మ దగ్ధం

ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోత రోహిత్ ముదిరాజ్ హెచ్చరిక




**అంబర్‌పేట్ ప్రజాబలంప్రతినిధి:** హైదరాబాద్ మార్చి 31ఉద్యమ నేతపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు చర్యగా అభివర్ణిస్తూ బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూబిజెపి కేంద్ర మంత్రులుతెలంగాణలో తిరుగనివ్వ మనీ హెచ్చరిస్తూబిజెపి నేతల అహంకారానికి పరాకాష్ట సంఘటన అని నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోత రోహిత్ హెచ్చరించారు. రాష్ట్ర సాధకుడు బడుగుల గొంతుక ఉద్యమ కెరటం గద్దర్ను పార్లమెంటులో అవమానిస్తూ అమిత్ షా వాక్యాలు చేస్తుంటే కేంద్ర మంత్రులు నవ్వుతూ ఉన్నారని తెలంగాణ ఉద్యమకారులకు అవమానం జరుగుతుంటే తెలంగాణ బిడ్డలుగా స్పందించాల్సింది పోయి నవ్వుతూ ఉండడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. క్షమాపణ చెప్పని పక్షంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలతో బిజెపి నేతలకు నిరసన సెగ చూపిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అమరులను అగౌరవాన్ని చూస్తూ ఊరుకోదని బిజెపి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మోత రోహిత్ వెల్లడించారు. బిజెపి అవమానానికి గౌరవంగా బిజెపి కార్యాలయం వెళ్లే దారికి గద్దర్ పేరు సీఎం రేవంత్ రెడ్డి పెట్టాలని వినతి చేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డీసీసీ మోత రోహిత్ ముదిరాజ్ ,ఉషశ్రీ ,శ్యాంసింగ్, శ్రీకాంత్ యాదవ్ ,షా మొహమ్మద్ ఆరీఫ్, ఎం.శ్రీనివాస్, బి.సతీష్‌గౌడ్ ,ఎస్.ధన్‌రాజ్,సుభాష్(లడ్డూ),దాసరి రాజ్‌కుమార్, కార్యకర్తలు , పెద్ద ఎత్తున నేతలు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక దిశా నిర్దేశం లేకుండా తూతూ మంత్రంగా ముగిసిన అసెంబ్లీ సమావేశాలు

## మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియా సమావేశం

ఏ అసెంబ్లీ మీడియా హాల్..ఒక దిశా నిర్దేశం లేకుండా తూతూ మంత్రంగా ముగిసిన అసెంబ్లీ సమావేశాలు.. ఆరు గ్యారెంటీలపై స్పష్టత కరువు.ప్రజా సమస్యలపై చర్చకు పారిపోయి, కేరళ ఎన్నికల కోసం అసెంబ్లీని అర్థాంతరంగా ముగించిన కాంగ్రెస్ ప్రభుత్వం.మంత్రి పొంగులేటి అవినీతిని ఆధారాలతో బయటపెడితే.. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు.సభలో ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వాడిన అహంకారపూరిత, వీధి రౌడీల భాషను ఎథిక్స్ కమిటీకి పంపాలి.కాళేశ్వరంపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం.. ఇది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఫెవికాల్ బంధానికి నిదర్శనం.కేంద్ర ప్రభుత్వ 'ఎకనామిక్ సర్వే', రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పెట్టిన బడ్జెట్ లెక్కలే కాళేశ్వరం విజయానికి సజీవ సాక్ష్యాలు.కాళేశ్వరం ప్రాజెక్టు కొట్టుకుపోతే.. మల్లన్న సాగర్‌లో 25 టీఎంసీల నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి?దమ్ముంటే బీజేపీ, కాంగ్రెస్ నేతలు మాతో రండి.. కాళేశ్వరం జలాలతో గలగలా పారుతున్న గోదావరి నీళ్లను, పండుతున్న పొలాలను చూపిస్తాం.హరీశ్ రావు గారి కామెంట్స్...శాసనసభ సమావేశాలు ఒక దిశా నిర్దేశం లేకుండా ముగిశాయి. రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలపై స్పష్టత వస్తుందని, ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించిన ప్రజలకు ప్రభుత్వం తీవ్ర నిరాశనే మిగిలించింది.బడ్జెట్, బిల్లులు పాస్ చేసుకోవడానికి, రాజ్యాంగ అనివార్యతను పూర్తి చేయడానికి మాత్రమే తూతూ మంత్రంగా సభను నడిపారు. నిజమైన ప్రజా సమస్యలు చర్చించడానికి ప్రభుత్వం కనీసం ముందుకు రాలేదు.ప్రజలు ఎదుర్కొంటున్న 19 సమస్యలపై షార్ట్ డిస్కషన్ కోసం బీఆర్ఎస్ పక్షాన నోటీసులు ఇచ్చినా, ఏ ఒక్క అంశం పైనా ప్రభుత్వం చర్చకు రాలేదు. ప్రభుత్వం చేసిన మంచి పనులు చెప్పుకోవడానికి ఒక్క ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం కూడా లేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ఉంది.సభా సాంప్రదాయాలను పూర్తిగా తిలోదకాలిచ్చారు. నియమ నిబంధనలు, సభా మర్యాదలను, ప్రతిపక్షాల పట్ల కనీస గౌరవాన్ని తుంగలో తొక్కారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిపక్షాలు అడిగిన ప్రజా సమస్యల మీద సూటిగా సమాధానం చెప్పకుండా తొండల భాష, కండల భాష వాడారు. రేవంత్ రెడ్డి ప్రవర్తించిన తీరు సభానాయకుడి హోదాకు తగినది కాదు.ప్రభుత్వం డిఫెన్స్‌లో పడ్డప్పుడల్లా ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగడం, గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప మరేమీ లేదు.ప్రజల పక్షాన ప్రశ్నించడానికి ప్రతిపక్షం ఉంటుంది. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రశ్నించడమే ప్రతిపక్ష బాధ్యత. ఆ బాధ్యతను బీఆర్ఎస్ నిర్వహిస్తుంటే కాంగ్రెస్ తట్టుకోలేకపోతోంది.బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజైనా, అప్రాప్రియేషన్ రోజైనా ప్రశ్నోత్తరాల సమయం ఉంటుంది. కానీ ఈ ప్రభుత్వం ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా ఎత్తివేసింది.గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం రోజు, ఆర్థిక మంత్రి బడ్జెట్ పెట్టిన రోజు ప్రశ్నోత్తరాలు లేవు. సభ జరిగిన రోజుల్లో సగం రోజులు ప్రశ్నోత్తరాలు నడపలేదు. ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలు చర్చకు రాకుండా చేశారు.ఏ ఒక్కరోజు కూడా అసెంబ్లీని సమయానికి ప్రారంభించలేదు. బీఏసీ సమావేశంలో ఉదయం 8:30 కి ప్రారంభించాలని అడిగాము, 10 గంటలకు ప్రారంభిస్తామని చెప్పి ఏ రోజూ పదింటికి కూడా మొదలుపెట్టలేదు.సమయపాలన లేదు, సభ అంటే గౌరవం లేదు. శాసనసభను గాంధీభవన్‌లాగా మార్చేశారు.అసెంబ్లీలో టీ బ్రేక్ 10 నిమిషాలు, లంచ్ బ్రేక్ అరగంట ఉంటుంది. కానీ, ముఖ్యమంత్రి ఢిల్లీ నుంచి వస్తున్నాడని ఏకంగా 4 గంటలు టీ బ్రేక్ ఇచ్చారు. ఫైనాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని 3 గంటలపాటు సభను ఆపి వెయిట్ చేయించారు. ప్రిపరేషన్ ఇంట్లో చేసుకోవాలి కానీ సభకు వచ్చాక చేస్తారా..కావాలనే లేట్ నైట్ వరకు సభ నడిపి, సభ్యులు లేకుండా చేయాలని చూశారు.అసెంబ్లీ పని దినాలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. వారం రోజులు సభను ఎక్స్‌టెండ్ చేయమని అడిగినా ప్రభుత్వం ముందుకు రాలేదు.కేరళ ఎన్నికల ప్రచారం కోసం అసెంబ్లీని 30వ తేదీనే హడావుడిగా ముగించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు, ప్రజా సమస్యలు ముఖ్యమా? లేక కేరళ ఎన్నికల ప్రచారం ముఖ్యమా?మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని సాక్ష్యాధారాలతో సహా సభలో బయటపెడితే.. ప్రజల దృష్టి మరల్చడానికి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడ్డారు. రవీంద్రభారతిలో నాటకాలు వేశారు.అవినీతి నుంచి మంత్రిని కాపాడటానికే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రెండు రోజుల పాటు సస్పెండ్ చేసి, ప్రతిపక్షం లేకుండానే ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకున్నారు.హేట్ స్పీచ్ బిల్లును చివరి రోజు తెచ్చి ఎలాంటి చర్చ లేకుండానే ముగించారు. పద్దులన్నీ లాస్ట్ రోజు పెట్టి గిలెటిన్ చేసుకొని పారిపోయారు. ఇరిగేషన్ పద్దు మీద కూడా కనీస చర్చ లేకుండా పాస్ చేసుకున్నారు.హౌస్ కమిటీ పనికిరాదని చెప్పి, శాసనసభ్యులకు, శాసనసభకు గౌరవాన్ని తగ్గించారు.ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇద్దరూ మా బడ్జెట్ చింపుతారా? అని మాట్లాడుతున్నారు. మీ బడ్జెట్‌లో ఏమీ లేదు.. అది పూర్తిగా డొల్ల బడ్జెట్. కాబట్టే చింపి మా నిరసనను వ్యక్తం చేశాము. ఈ విమర్శ ఆర్థిక మంత్రి భట్టి గారిని వ్యక్తిగతంగా అన్నది కాదు, ఆ హోదాలో ఉన్న ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాం.100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పారు. మీరు ప్రవేశపెట్టింది మూడో బడ్జెట్, మిగిలింది ఇంకొక్కటే బడ్జెట్. కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తానని చెప్పి మూడు బడ్జెట్లలో ఎందుకు నిధులు పెట్టలేదు.అవ్వాతాతలను, రైతన్నలను, నిరుద్యోగులను, విద్యార్థులను, మహిళలను.. ఇలా అన్ని వర్గాలను మోసం చేశారు.గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రజల చెవిలో పూలు పెట్టింది మీరే. మీ మోసాలను అర్థం చేయించడానికే సభలో వినూత్నంగా చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపాము.కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని అడిగితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు పారిపోయారు?కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది కేవలం 16 వేల ఉద్యోగాలే అని వారే శాసనసభకు ఇచ్చిన సమాధానంతో స్పష్టమైంది. నిరుద్యోగుల ఆకాంక్షను సభలో గట్టిగా వినిపించాం.గడిచిన రెండున్నర సంవత్సరాల్లో బీసీ కార్పొరేషన్‌కు ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని రుజువు చేశాం. బీసీల గొంతుకగా బీఆర్ఎస్ పోరాడింది.ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై కూడా స్పష్టంగా బహిర్గతం చేశాం. రెండున్నర ఏళ్లలో దళితులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని ఈ ప్రభుత్వ వైనాన్ని సభా సాక్షిగా ఎండగట్టాం. దళితులపై రేవంత్ రెడ్డిది కేవలం కపట ప్రేమ మాత్రమే.కాంగ్రెస్ సభ్యులు సభలో కత్తుల కోలాటం ఆడుతాం, తలలు తీస్తాం, సామాజిక బహిష్కరణ చేస్తాం అని పైల్వాన్ల భాష మాట్లాడుతుంటే.. ముఖ్యమంత్రి పక్కన కూర్చొని ప్రోత్సహించారు. ఈ వ్యాఖ్యలను ఎందుకు ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరు? రేవంత్ రెడ్డి రెండేళ్లుగా సభలో మాట్లాడుతున్న భాష కూడా ఎథిక్స్ కమిటీకి వెళ్లాల్సిందే.పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ గారు కాళేశ్వరంపై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఆయన వ్యాఖ్యలు అచ్చం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న భాషలాగే ఉన్నాయి. బీఆర్ఎస్‌పై బురదజల్లేందుకు కాంగ్రెస్, బీజేపీల ఫెవికాల్ బంధం బయటపడింది.కాళేశ్వరం ప్రాజెక్టులో 90 వేల కోట్లు, లక్ష కోట్లు కొట్టుకుపోయాయి అని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి ఎలా మాట్లాడుతారు? వాస్తవాలు ఇలా ఉన్నాయి..కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమే.కాళేశ్వరం ప్రాజెక్టు దేశానికే ఆదర్శం అని కేంద్ర మంత్రులు, అధికారులు చెప్పారు.ఇది తెలంగాణకు వరప్రదాయిని అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారు చెప్పారు.తెలంగాణకు ఇది ముక్తేశ్వర ప్రాజెక్టు అని ఆనాటి గవర్నర్ నరసింహన్ గారు కొనియాడారు.కాళేశ్వరం కంటే గొప్ప ప్రాజెక్టు దేశంలో లేదని సాక్షాత్తూ ప్రస్తుత కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారే ఆనాడు చెప్పారు.రామన్ మెగసెసే అవార్డు గ్రహీత రాజేందర్ సింగ్ గారు గోదావరి నదికి నడకలు నేర్పి జీవనదిగా మార్చారు అని ప్రశంసించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా పనులు జరుగుతున్నాయి, ప్రాజెక్టు డిజైన్లు, ప్రణాళికలు చాలా బాగున్నాయి అని సెంట్రల్ వాటర్ కమిషన్ చైర్మన్ మసూద్ హుస్సేన్ గారు కితాబిచ్చారు.పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ గారు ప్రాజెక్టును విజిట్ చేసి ఇదొక అద్భుతం అని చెప్పారు.అమెరికాలోని సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ కాళేశ్వరం ప్రాజెక్టుకు అవార్డు ఇచ్చి సత్కరించింది. సర్వోన్నత న్యాయస్థానం న్యాయమూర్తులు కూడా ప్రాజెక్టును ప్రశంసించారు.నిన్నగాక మొన్న ఇదే పార్లమెంట్



సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' (చాప్టర్ 8) రిపోర్ట్ ప్రకారం.. "2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం, 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగింది. దీనికి ప్రధాన కారణం కేసీఆర్ గారు నిర్మించిన 'కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ' పథకాలే" అని కుండబద్దలు కొట్టింది.ఇక నిన్న బడ్జెట్‌లో సాక్షాత్తూ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డే.. కాళేశ్వరం ప్రాజెక్టులో పారుతున్న లక్షల ఎకరాలకు అదనంగా 2024 లో 3000 ఎకరాలు కొత్తగా పారకం పెరిగింది. 2025లో కొత్త ఆయకట్టు సాగులోకి తెచ్చాము అని స్పష్టంగా చెప్పారు.ప్రాజెక్టు లక్ష కోట్లు కొట్టుకుపోతే.. ఈ కొత్త ఆయకట్టుకు పారకం ఎక్కడినుంచి వచ్చింది?భువనగిరి జిల్లాలో ఆలేరు, భువనగిరి ఎమ్మెల్యేలు కాలువలకు వెళ్లి నీళ్లు వదులుతున్నారు కదా.. అవి కాళేశ్వరం నీళ్లు కావా?గంధమల్ల ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు, అది కాళేశ్వరంలో భాగం కాదా?హైదరాబాద్‌కు తాగునీటి కోసం మూసీ పక్కనుంచి 20 టీఎంసీల నీళ్లు తెస్తామని రూ. 8,000 కోట్లతో కాలువలు తవ్వుతున్నారు కదా.. కాళేశ్వరం కొట్టుకుపోతే మల్లన్న సాగర్ నుంచి ఆ నీళ్లు ఎలా వస్తున్నాయి?ఈ నిమిషానికి కూడా మల్లన్న సాగర్‌లో 25 టీఎంసీల నీళ్లు నిల్వ ఉన్నాయి. వాస్తవాలను మరుగునపరిచి బీఆర్ఎస్‌పై బురద రాజకీయం చేస్తున్నారు.కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ గారికి, అలాగే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, కాంగ్రెస్ నాయకులకు నేను సవాల్ విసురుతున్నాను. మీరు తెలంగాణకు రండి. యాదాద్రి భువనగిరి, చొప్పదండి, జగిత్యాల, సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, మెదక్, నర్సాపూర్ రైతుల్ని అడుగుదాం పదండి.గలగలా పారుతున్న ఆ గోదావరి నీళ్లు ఎక్కడివో అడుగుదాం. కాళేశ్వరం నీళ్ల వల్ల పండిన పచ్చని పొలాలను చూద్దాం, రైతులను పలకరిద్దాం రండి. సిద్దిపేటలో ఈ నిమిషానికి 80,000 ఎకరాల పంట పండింది.. అవన్నీ కాళేశ్వరం నీళ్లతో పండిన పంటలే కదా. నేను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి 20 ఉత్తరాలు రాశాను. ప్రభుత్వం కేవలం రూ. 50 కోట్లు విడుదల చేస్తే.. కొత్తగా ఒక సంవత్సరానికి రెండు లక్షల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది. కానీ ఆ నిధులు ఇవ్వకుండా పగ పట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర తెలంగాణపై పగబట్టింది. కరీంనగర్, నల్గొండ, యాదాద్రి, సిద్దిపేట, మెదక్ జిల్లాలకు 50 కోట్లు ఇస్తే రెండు లక్షల ఆయకట్టుకు నీళ్లు వస్తాయి. కానీ అలా నీళ్లు ఇస్తే కాళేశ్వరం పోయింది అని తాము చెప్పిన అబద్ధం ఎక్కడ బయటపడుతుందో అన్న అక్కసుతో రైతులకు శిక్ష వేస్తున్నారు.మా మీద మీకు పగ, ద్వేషం ఉంటే మాకు శిక్ష వేయండి.. కానీ రైతుల పొట్ట కొట్టకండి. తక్షణమే ఆ నిధులు విడుదల చేసి కాలువలకు నీళ్లు వదలాలి.చిరుద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీలు సహా అన్ని వర్గాల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని నిలదీసింది. మాకు శాసనసభ మాత్రమే వేదిక కాదు, ప్రజాక్షేత్రంలో అన్ని వేదికలపైనా ప్రభుత్వ తప్పిదాలను ఎండగడతాం. కేసీఆర్ గారి ఆదేశాల మేరకు, ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది.

## అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ నస్పూర్ పరిధిలోని తాళ్లపల్లి, సింగాపూర్,గుత్తేదారుపల్లి ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి పనుల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న బయో మైనింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ఆండాళమ్మ కాలనీ డంపింగ్ యార్డులో బయో మైనింగ్ పనులు పూర్తి అయ్యాయని, ఈ ప్రాంతంలో త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాళ్లపల్లి,సింగాపూర్ రిహాబిలిటేషన్,రీ సెటిల్మెంట్ కాలనీలో సందర్శించి పారిశుద్ధ్య పరిస్థితులు, మురుగు కాలువ వ్యవస్థ నిర్వహణ పరిశీలించి క్రమం తప్పకుండా శుభ్రత చర్యలు చేపట్టాలని,డివిజన్ పూర్తి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలతో మాట్లాడి సంక్షేమ పథకాల అమలు వివరాలను తెలుసుకున్నారు. రుణాల మంజూరు విషయంలో తలెత్తిన ఇబ్బందులు, పారిశుద్ధ్య సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం నెన్నెల మండలంలోని గ్రామపంచాయతీలలో పర్యటించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుతీరును పరిశీలించారు. చెత్త సేకరణ, అంతర్గత రహదారుల శుభ్రత, మురుగు కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడగా బిల్లుల మంజూరులో ఆలస్యం జరుగుతుందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు,గృహ జ్యోతి ఇతర సంక్షేమ పథకాల అమలు వివరాలను తెలుసుకొని పథకాల నిర్వహణలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్, నెన్నెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై,మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## సాలోజిపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ రోడ్డుకు ఐదు లక్షలు మంజూరు రూ 5 లక్షలు మంజూరు చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 31 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** టేక్మాల్ మండల పరిధిలోని, సాలోజిపల్లి గ్రామపంచాయతీ, ఎస్సీ కాలనీలో గల రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజల ఇబ్బందులను గుర్తించి, మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి వెంటనే స్పందించి(ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా 5,లక్షల రూపాయలు మంజూరు చేశారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు, ధన్యవాదాలు తెలియజేస్తూ, సిసి రోడ్డు పనులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో సాలోజిపల్లి, సర్పంచ్, మొహమ్మద్ ఇర్షాద్, మరియు మెదక్ జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ ఆశీలాసాగర్, ప్రెసిడెంట్ చంద్రయ్య, పార్టీ నాయకులు శామ్యూల్, సీనియర్ నాయకులు, వార్డు మెంబర్ శీను, బి యాదగిరి, బాలరాజు మురళి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.....

## కోత్లపూర్ జిపి నర్సరీని సందర్శించిన ఏపీఓ అంజిరెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 31 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం కొత్ల పూర్ జిపి నర్సరీని సందర్శించిన మర్పల్లి ఏపీవో అంజిరెడ్డి మొక్కలు పెంచే విధానంలో కొన్ని మార్పులు కొన్ని సూచనలు కొన్ని సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు మొక్కలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ చక్కగా నీళ్లతో తడుపుతూ మొక్కలను పెంచాలి కాండంకు నీళ్లు వెళ్లేలా నెమ్మదిగా మట్టిని తడిపి దృఢంగా మొక్కలను పెంచాలని తెలిపారు తొలకరి వర్షాలు వచ్చేసరికి మొక్కలు నాటేందుకు సిద్ధంగా మొక్కలను నాణ్యతగా పెంచాలని తెలిపారు మొక్కలు పెంచే క్రమంలో మొక్కలను నాటడం ఎంత ప్రాముఖ్యము నాటిన మొక్కలను బ్రతికించుకోవడం కూడా అంతే ప్రాముఖ్యము మర్పల్లి ఏపీవో అంజిరెడ్డి తెలిపారు

## ఐపీఎల్ బెట్టింగ్ 10 మందిపై కేసు



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని బృందావన్ కాలనీలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 10 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ బండారి రాజు తెలిపారు. విజయ్ తో పాటు ఇతరులు చిట్టీల రూపంలో బెట్టింగ్ నిర్వహిస్తుండగా పట్టుకున్నారు. 3 బైక్లు, 9 మొబైల్ ఫోన్లు, రూ. 4470 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చికెన్ లెగ్ పీస్ కోసం పెళ్లిలో ఘర్షణ పలువురికి గాయాలు

ఉత్తరప్రదేశ్లోని అమ్రోహా జిల్లా హసన్పూర్లో చోటు చేసుకున్న ఓ వింత సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారింది. సాధారణంగా పెళ్లిళ్లలో కట్న కానుకలు లేదా ఇతర మర్యాదల విషయంలో గొడవలు జరగడం చూస్తుంటాం.కానీ ఇక్కడ మాత్రం కేవలం చికెన్ లెగ్ పీస్ల కోసం ఏకంగా పెళ్లి పీటల వరకు వెళ్లాల్సిన వేడుక రణరంగంగా మారింది. ఘటన స్థానికంగానే కాకుండా ఇంటర్నెట్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది.హసన్పూర్కు చెందిన ఒక యువతికి, సమీప ప్రాంతానికి చెందిన యువకుడికి వివాహం నిశ్చయమైంది. పెళ్లి వేడుకలో భాగంగా వరుడి తరఫు బంధువులకు విందు ఏర్పాటు చేశారు.
భోజనాల సమయంలో వడ్డించిన బిర్యానీలో తమకు తగినన్ని చికెన్ లెగ్ పీస్లు రాలేదని వరుడి బంధువులు అసహనం వ్యక్తం చేశారు. వడ్డించే వారితో మొదలైన చిన్నపాటి వాగ్వాదం, చూస్తుండగానే ఇరువర్గాల మధ్య పెద్ద ఘర్షణకు దారితీసింది.కోపంతో ఊగిపోయిన ఇరు పక్షాల వారు భోజనశాలలోని కుర్చీలను ఒకరిపై ఒకరు విసురుకున్నారు. పళ్ళాలు, గ్లాసులు విసిరేయడంతో విందు ప్రాంగణం యుద్ధభూమిని తలపించింది. ఈ గందరగోళంలో కొందరికి స్వల్ప గాయాలయ్యాయి.

## అన్నం సరిపోలేదు మళ్లీ పెట్టమన్నందుకు ప్రిన్సిపాల్ దాష్టికం
## విద్యార్థినులను మోకాళ్ళ మీద కూర్చోబెట్టిన ప్రిన్సిపాల్

నల్గొండ జిల్లా దామరచర్ల బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు అన్నం సరిపోలేదు మళ్లీ పెట్టమన్నందుకు రాత్రి 8 గంటల నుండి 9 గంటల వరకు మోకాళ్ళ మీద కూర్చోబెట్టి ప్రిన్సిపాల్ పైశాచికంగా వ్యవహరించింది. ఎక్కువ అన్నం ఎక్కువ కూరలు పెట్టలేమని.. విద్యార్థులు ఎవరైనా అన్నం సరిపోలేదు మళ్లీ పెట్టండి అంటే అందరికీ ఇదే గతని బెదిరింపులకు గురిచేసింది. విద్యార్థినులను చిత్రహింసలకు గురి చేస్తున్న ప్రిన్సిపాల్ ను డిస్మిస్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్

## రీల్స్ పిచ్చి..
## ఐదవ అంతస్తునుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయిన బాలిక

తిరుపతి అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో, రాజారెడ్డి నగర్లో సాయి నివాస్ అపార్ట్మెంట్లో వుంటున్న పుష్ప (13) ఐదవ అంతస్తునుంచి కిందపడి ప్రాణాలు కోల్పోయింది. తండ్రి ధను బహదూర్. నేపాల్ దేశానికి చెందిన వారు కాగా, జీవనోపాధి కోసం ఇక్కడికి వలస వచ్చి, సాయి నివాస్ అపార్ట్మెంట్లో వాచ్మెన్గా పనిచేస్తూ అక్కడే నివసిస్తున్నారు. సోమవారం రాత్రి సోషల్ మీడియా వీడియోలు (రీల్స్) చిత్రీకరిస్తూకింద పడి మృతి చెందింది. పుష్ప కనిపించక పోవడంతో తల్లి కాజల్ వెతుకుతూ ఉండగా అపార్ట్మెంట్ ఐదు అంతస్తుల భవనం నుంచి పడినట్లు గుర్తించింది. ఈ ఘటనపై అలిపిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు.

## లివ్ ఇన్ రిలేషన్ షిప్ లో ఉంటే కుటుంబ హోదా...

హైదరాబాద్, మార్చి31, లివ్ ఇన్ రిలేషన్ షిప్లో ఉండే వారి పట్ల కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం సెన్సస్ నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. దేశవ్యాప్తంగా జనగణన ? 2027 ప్రక్రియ ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభవుతుంది. అయితే, ఈ జనగణనలో సహజీవన జంటలకు సైతం కుటంబ హోదా ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. చాలాకాలంగా కలిసి ఉంటున్న వారిని ఇకపై ఒకే కుటుంబంగా గుర్తించాలని నిర్ణయం తీసుకున్నట్లు తాజాగా కేంద్రం వెల్లడించింది.మన దేశంలో సాధారణంగా పదేళ్లకోసారి జనగణన నిర్వహిస్తారు. ఆఖరిగా 2011లో జనాభా లెక్కలు సేకరించారు. కొవిడ్ కారణంగా 2021లో నిర్వహించాల్సిన జనగణనకు ఆటంకం ఏర్పడింది.

ప్రస్తుతం జనాభా గణన ప్రక్రియ ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమవుతుంది. రెండు దశల్లో నిర్వహిస్తారు. మొదటి దశలో భాగంగా గృహ గణన చేపట్టనున్నారు. మొబైల్ యాప్ ద్వారా అధికారులు ఇంటింటికీ వెళ్లి ఇళ్ల వివరాలు సేకరించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో రెండో దశలో జనాభా లెక్కల సేకరణ ఉంటుంది. జనగణన కోసం 33 ప్రశ్నలతో ఓ ప్రశ్నావళిని రూపొందించారు. రెండో దశలో లడఖ్ కేంద్ర పాలిత, జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాల్లోని మంచుతో కప్పబడిన ప్రాంతాలు, అలాగే హించల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు మినహా భారతదేశం వ్యార్తంగా జనాభా గణన ప్రారంభమవుతుంది. ఈ రెండు రాష్ట్రాల్లో ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో నిర్వహిస్తారురెండవ దశలో కుటుంబంలో వ్యక్తుల సంఖ్య, వారి పేర్లు, వయస్సు, లింగం, వైవాహిక స్థితి, కులం, మతం, విద్య, భాష, వైకల్యం, వలస, వృత్తి, సంతానోత్పత్తి (వివాహిత మహిళల విషయంలో) వివరాలు సేకరిస్తారు. అదేవిధంగా ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు, గృహోపకరణాలు వంటి వివరాలను అడుగుతారు.

తృణ ధాన్యాల వినియోగం, తాగునీటి వనరులు, మరుగుదొడ్లు వాడకం, వంటగది సౌకర్యాలు, పంటకు వినియోగించే ఇంధనం వివరాలు సేకరిస్తారు.

# పొంగులేటీ టార్గెట్ వెనుక... ఏం జరుగుతోంది



హైదరాబాద్ మార్చి 31, తెలంగాణ రాజకీయ క్షేత్రంలో ప్రస్తుతం బిఆర్ఎస్ వర్సెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య జరుగుతున్న యుద్ధం అత్యంత ఆసక్తికరంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంటే ఎక్కువగా పొంగులేటిని టార్గెట్ చేయడం వెనుక బలమైన రాజకీయ కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఒక కీలక విషయాన్ని లేవనెత్తారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కొన్ని అక్రమ వ్యవహారాలు, కొత్త ప్రాజెక్టుల విషయంలో బిఆర్ఎస్ నేతలు చేస్తున్న పైరవీలకు పొంగులేటి అడ్డుపడుతున్నారని, అందుకే ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారు.గతంలో తమకు అనుకూలంగా ఉన్న వ్యవస్థలను పొంగులేటి ఇప్పుడు ప్రక్షాళన చేస్తుండటంతో, తమ పనులు కావడం లేదన్న కోపంతోనే బిఆర్ఎస్ పెద్దలు పొంగులేటి అక్రమ మైనింగ్ పై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నారని అధికార పక్షం వాదన. పొంగులేటిని ఒత్తిడిలోకి నెట్టడం ద్వారా తమ పాత పనులను చక్కబెట్టుకోవాలనే వ్యూహం ఇందులో ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, బిఆర్ఎస్ నేతలు మాత్రం పొంగులేటిపై అక్రమ మైనింగ్ అనే అస్త్రాన్ని బలంగా ప్రయోగిస్తున్నారు. కేవలం అసెంబ్లీకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయడం, గవర్నర్కు ఫిర్యాదు చేయడం ద్వారా దీనిని ఒక పెద్ద స్కామ్గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు.పొంగులేటి వ్యాపార సామ్రాజ్యాన్ని దెబ్బతీయడం ద్వారా ఆయన రాజకీయ ప్రభావాన్ని తగ్గించవచ్చని బిఆర్ఎస్ భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. గతంలో తమ పార్టీలో ఉన్న వ్యక్తి కావడంతో, ఆయన బలహీనతలు తమకు తెలుసని, అందుకే పకడ్బందీగా ఆధారాలతో దాడి చేస్తున్నామని బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. అయితే, ఇది నిజంగా అవినీతిపై పోరాటమా లేక రాజకీయ కక్షసాధింపా అన్నది ప్రజల్లో చర్చనీయాంశమైంది.రాజకీయంగా చూస్తే, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్కు కోలుకోలేని దెబ్బ తీశారు. గత ఎన్నికల్లో అక్కడ బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ అవ్వడానికి ఆయనే ప్రధాన కారకుడు. భవిష్యత్తులో కూడా ఆయన తన పట్టును పెంచుకుంటే బిఆర్ఎస్ ఆ జిల్లాలో కోలుకోవడం అసాధ్యం. అందుకే, ఆయనపై అవినీతి ముద్ర వేయడం ద్వారా ప్రజల్లో ఆయన ఇమేజ్ను దెబ్బతీయాలనేది బిఆర్ఎస్ వ్యూహంగా కనిపిస్తోంది. రేవంత్ రెడ్డి కంటే పొంగులేటిని టార్గెట్ చేయడం వల్ల అటు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టవచ్చు, ఇటు తమ బద్ధశత్రువుపై పగ తీర్చుకోవచ్చు అనే వ్యూహం అమలు చేస్తున్నారని భావిస్తున్నారు.

# తమిళనాడులో మనీ కూపన్ల మాయాజాలం

చెన్నై, మార్చి 31, (న్యూస్ పల్స్) తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కురుక్షేత్రంలో 'మేనిఫెస్టో'ల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ విడుదల చేసిన డీఎంకే మేనిఫెస్టో, ప్రత్యర్థుల ఎత్తుగడలకు ఏమాత్రం తలొగ్గకుండా తన ద్రవిడ మోడల్ నమ్మకాన్నే ప్రతిఫలించింది. అన్నాడీఎంకే ఉచితాల వర్షం కురిపించినా, విజయ్ తన టీవీకే ద్వారా కొత్త ఆశలు రేపినా.. స్టాలిన్ మాత్రం తనదైన శైలిలో, అదనపు ఆకర్షణల కంటే ఆచరణాత్మక పాలనకే మొగ్గు చూపారుడీఎంకే మేనిఫెస్టోను సూపర్ స్టార్ గా అభివర్ణించిన స్టాలిన్, ప్రత్యర్థుల ఉచితాలకు దీటుగా తనదైన శైలిలో ఇల్లత్తరసి అనే పథకాన్ని ప్రకటించారు
ఆదాయ పన్ను పరిధిలోకి రాని గృహిణులకు ఏకంగా రూ.8,000 విలువైన కూపన్ అందజేస్తామని, దీనితో వారికి నచ్చిన వాషింగ్ మెషీన్, టీవీ లేదా ఫ్రిజ్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చని వెల్లడించారు. అలాగే కలైంజ్ఞర్ మహిళా హక్కు పథకం కింద ఇస్తున్న నగదును ?1,000 నుండి 2,000కు పెంచుతున్నట్లు ప్రకటించారు. ప్రత్యర్థి పార్టీలు తన పాత పథకాలనే ప్రాతిపదికగా తీసుకుని పోటీ పడుతుండటంతో, తాను పెద్దగా పంథా మార్చుకోవాల్సిన అవసరం లేదని స్టాలిన్ బలంగా నమ్ముతున్నారు.అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి తన మేనిఫెస్టోలో ఉచిత రిఫ్రిజిరేటర్లు, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం వంటి భారీ హామీలు గుప్పించారు.
అయితే, స్టాలిన్ దీనికి భిన్నంగా ఎంపిక చేసుకునే అవకాశాన్ని లబ్ధిదారులకే వదిలేశారు. ప్రభుత్వం నేరుగా వస్తువులు ఇచ్చే కంటే, ప్రజలే తమకు నచ్చిన వస్తువును కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించడం ద్వారా అవినీతికి తావులేకుండా చేయవచ్చని స్టాలిన్ భావిస్తున్నారు. అన్నాడీఎంకే ఉచితాల హోరును చూసి ఆయన ఏమాత్రం ఆందోళన చెందకుండా, తన పాత పథకాలనే స్కేల్-అప్ చేయడం ఆయన ధీమాకు నిదర్శనం.సినీ నటుడు విజయ్ తన తమిళగ వెట్రి కళగం మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి , డ్రగ్-ఫ్రీ స్టేట్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. కొత్త ఓటర్లు, యువతను ఆకట్టుకోవడమే లక్ష్యంగా విజయ్ అడుగులు వేస్తుంటే, స్టాలిన్ మాత్రం నాన్ ముదల్వన్ పథకం ద్వారా ఇప్పటికే 5 లక్షల మంది యువతకు శిక్షణ, నెలకు 1,500 స్టైపెండ్ ఇస్తున్నామని గుర్తు చేస్తున్నారు.
కొత్త పార్టీల రాకతో ఓట్లు చీలిపోయినా, తన డెలివరీ సిస్టమ్ ( బలంగా ఉండటంతో విజయం తనదేనని స్టాలిన్ ఫిక్స్ అయ్యారు.తమిళనాడు చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశామని, ప్రజల మద్దతుతో ఏడవసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని స్టాలిన్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.
ప్రత్యర్థులు తనను అనుకరిస్తున్నారే తప్ప కొత్తగా ఏమీ చేయడం లేదన్నది ఆయన విశ్లేషణ. ఏప్రిల్ 23న జరగనున్న పోలింగ్లో ఈ మేనిఫెస్టోల యుద్ధం ఎవరిని సింహాసనంపై కూర్చోబెడుతుందో చూడాలి.

# 500 కోట్లపైగానే ఆస్తి

చెన్నై, మార్చి 31, (న్యూస్ పల్స్) తమిళనాడు లో మరో నెలరోజుల్లో ఎన్నికల సమరం జరగబోతోంది. ఈసారి తమిళ రాజకీయాలపై యూత్ ప్రత్యేకమైన దృష్టి పెట్టింది. ఎందుకంటే తమిళనాడు బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ లో ఒకరైన విజయ్ ౹ఎఐ పార్టీ ద్వారా పోటీ చేయబోతున్నాడు. నిన్ననే ఈ పార్టీ నుండి పోటీ చేయబోతున్న ఎమ్మెల్యే అభ్యర్థుల మొదటి జాబితా ని విడుదల చేసాడు విజయ్. తన దగ్గర కారు డ్రైవర్ గా పని చేసే వ్యక్తి కొడుక్కి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇది కదా న్యూ ఏజ్ పాలిటిక్స్ అంటే అంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ విజయ్ ని పొగుడుతున్నారు . ఇది కాసేపు పక్కన పెడితే సీనియర్ ఎన్టీఆర్ , చిరంజీవి, పవన్ కళ్యాణ్ తరహాలోనే రెండు స్థానాల్లో పోటీ చేయబోతున్నాడు. అందులో ఒక స్థానం పెరంబూర్ కాగా, మరొక స్థానం ట్రిచి సిటీ భారీ ర్యాలీ నడుమ అభిమానులతో ఊరేగింపు గా వెళ్లి పెరంబూరు లో ఎన్నికల నామినేషన్ వేసాడు విజయ్. అంతే కాకుండా నేటి నుండే ఆయన ఎన్నికల ప్రచారం కూడా మొదలు పెట్టేసాడు. ఇదంతా పక్కన పెడితే నేడు ఆయన సమర్పించిన నామినేషన్స్ పాత్రలలో ఆయన ఆస్తుల వివరాలను చూసి షాక్ అవుతున్నారు నెటిజెన్స్. ఆయన ఆదాయం వివరాలను ఒకసారి పరిశీలిస్తే 2020 ? 2021 వరకు 8 కోట్ల రూపాయిలు సంపాదించగా, 2021 ? 2022 సంవత్సరానికి 237 కోట్లు, 2022 ? 2023 వరకు 198 కోట్లు , 2023 ? 2024 వరకు 105 కోట్ల రూపాయిలు, 2024 నుండి 2025 వరకు 184 కోట్ల రూపాయిలు సంపాదించినట్టు తెలుస్తోంది. ఇక ఆస్తుల వివరాల్లోకి వెళ్తే మూవబుల్ అస్సట్స్ 400 కోట్ల రూపాయిలు ఉండగా, నాన్ మూవబుల్ అస్సట్స్ 115 కోట్ల రూపాయిల వరకు ఉంటుంది.విజయ్ తమిళనాడు లో ప్రస్తుతం స్టార్ స్టేటస్ పరంగా సూపర్ స్టార్ రజినీకాంత్ కనే పెద్దోడు. టాక్ తో సంబంధం లేకుండా విజయ్ సినిమాలు ఇక్కడ బాక్స్ ఆఫీస్ వద్ద సెన్సేషనల్ రికార్డ్స్ ని నమోదు చేసుకుంటూ ఉంటుంది . అందుకే ఒక్కో సినిమాకు ఆయన 150 కోట్ల రూపాయలకు పైగా రెమ్యూనరేషన్ అందుకుంటూ ఉంటాడు. వీటితో పాటు ఓటీటీ రైట్స్ మరియు ఇతర నాన్ థియేట్రికల్ రైట్స్ కలిపి విజయ్ సినిమాకు కనీవినీ ఎరుగని రేట్స్ పలుకుంటూ ఉంటాయి. వాటిల్లో కూడా విజయ్ కి లాభాలు ఉన్నాయి. అవన్నీ ఈ ఎన్నికల అఫిడిఫేట్ లో పొందుపరిచాడు విజయ్. అందుకు సంబంధించిన నామినేషన్ పత్రాలు ఇప్పుడు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యాయి.

# ఇవాళ్టి నుంచి దేశవ్యాప్తంగా జనగణన...
## 33 ప్రశ్నలు అడగనున్న అధికారులు

హైదరాబాద్, మార్చి 31, జనాభా గణన దిశగా కీలక అడుగు పడింది. ఏప్రిల్ 1న ప్రారంభం కానున్న గృహాల జాబితా ప్రక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం 33 ప్రశ్నలతో కూడిన ఒక కొత్త ప్రశ్నావళిని విడుదల చేసింది. ఇంటర్నెట్ సదుపాయం, ఎల్పిజి, నీరు, పారిశుధ్యం వంటి ప్రాథమిక సౌకర్యాలతో పాటు మారుతున్న సామాజిక స్వరూపాన్ని అర్థం చేసుకోవడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.

ఇంటర్నెట్ సౌకర్యాల లభ్యత..

2011లో నిర్వహించిన గత జనాభా గణన తర్వాత భారత సమాజంలో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రశ్నావళిని రూపొందించడం జరిగింది. గృహాల రకం, ప్రదేశం, నిర్మాణం గురించిన ప్రశ్నలతో పాటు ఇంటర్నెట్ సౌకర్యాల లభ్యతకు సంబంధించిన ఒక కొత్త ప్రశ్నను కూడా చేర్చడం జరిగింది. అంతేకాకుండా ఎల్పిజి, తాగునీరు, ఇతర ప్రాథమిక సౌకర్యాల లభ్యతకు సంబంధించిన సమాచారం కూడా సేకరిస్తారు.

ఆహార భద్రత, ప్రాంతీయ ఆహారపు అలవాట్లు..

ఈ ప్రశ్నావళి పారిశుధ్యం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడుతుంది. ఇందులో మరుగుదొడ్ల లభ్యత, మురుగునీటి పారుదల వ్యవస్థలు, స్నానపు సౌకర్యాలకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి. అదనంగా, కుటుంబాలలో వినియోగించే ప్రధాన ధాన్యాల గురించి కూడా సమాచారం సేకరించబడుతుంది. ఇది ఆహార భద్రత గతిశీలతను, ప్రాంతీయ ఆహారపు అలవాట్లనుఅర్థంచేసుకోవడానికి సహాయపడుతుంది.

ఫిబ్రవరి 1, 2027న రెండో దశ ప్రారంభం..

2027 జనాభా లెక్కలు రెండు దశల్లో నిర్వహిస్తారు. మొదటి దశలో ఇళ్ల జాబితా ప్రక్రియ ఉంటుంది. రెండో దశలో అసలైన జనాభా గణన ఫిబ్రవరి 1, 2027న ప్రారంభమవుతుంది. ఇది భారతదేశానికి మొత్తం మీద 16వ జనాభా లెక్కలు. స్వాతంత్ర్యం తర్వాత ఇది ఎనిమిదవది. ఇది దేశవ్యాప్తంగా విధాన రూపకల్పన, అభివృద్ధి ప్రణాళికకు అవసరమైన కీలకమైన సమాచారాన్ని అందిస్తుంది.

2027 జనాభా లెక్కలలో అడిగే 33 ప్రశ్నలు ఇవే..

భవన సంఖ్య (పురపాలక లేదా స్థానిక అధికార సంస్థ లేదా జనాభా లెక్కల సంఖ్య)
ఇంటి సంఖ్య
ఇంటి నేల కోసం ప్రధానంగా ఉపయోగించిన పదార్థం
ఇంటి గోడల కోసం ప్రధానంగా ఉపయోగించిన పదార్థం
ఇంటి పైకప్పు కోసం ప్రధానంగా ఉపయోగించిన పదార్థం
ఇంటి ఉపయోగం
ఇంటి పరిస్థితి
కుటుంబ సంఖ్య
కుటుంబ సభ్యుల సంఖ్య
కుటుంబ పెద్ద పేరు
కుటుంబ పెద్ద లింగం
షెడ్యూల్డ్ కులం / షెడ్యూల్డ్ తెగ / ఇతర
ఇంటి యాజమాన్య స్థితి
ఇంటిలోని గదుల సంఖ్య
కుటుంబంలోని వివాహిత జంటల సంఖ్య
తాగునీటి ప్రధాన వనరు
తాగునీటి వనరు లభ్యత
ప్రధాన లైటింగ్ వనరు
టాయిలెట్ సౌకర్యం లభ్యత
టాయిలెట్ రకం
మురుగునీటి పారుదల సౌకర్యం
స్నానపు సౌకర్యం లభ్యత
వంటగది, ఎల్పిజి / పిఎన్జి కనెక్షన్
వంటకు ఉపయోగించే ప్రధాన ఇంధనం
రేడియో / ట్రాన్సిస్టర్
టెలివిజన్
ఇంటర్నెట్ సౌకర్యం
ల్యాప్టాప్ / కంప్యూటర్
టెలిఫోన్ / మొబైల్ ఫోన్ / స్మార్ట్ఫోన్
సైకిల్ / స్కూటర్ / మోటార్సైకిల్ / మోపెడ్
కారు / జీప్ / వ్యాన్
ప్రధానంగా తినే ధాన్యం
మొబైల్ నంబర్

2011లో నిర్వహించిన గత జనాభా గణన తర్వాత సమాజంలో సంభవించిన మార్పులను పరిగణనలోకి తీసుకుని ఈ ప్రశ్నావళిని రూపొందించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత
## నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ పట్టణంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీసు శాఖ ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ,.... రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం మరియు ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి వాహనదారు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన బాధ్యత కలిగి ఉండాలి అన్నారు.హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీస్ కళాబృందం ప్రత్యేక ప్రదర్శన నిర్వహించింది. యమధర్మరాజు వేషధారణలో కళాకారులు హెల్మెట్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.యువత అధిక వేగంతో వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని ఎస్పీ హెచ్చరించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా శిక్షార్హమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, వాహన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో పాఠశాలలు, కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# రేవంత్ రెడ్డి మైండ్ బ్లోయింగ్ గ్రాఫ్!

హైదరాబాద్ మార్చి 31, భారతదేశంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించిన స్థానం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రధాని నరేంద్ర మోదీ అగ్రస్థానంలో నిలవడం సహజమే అయినా, కేవలం కొన్ని ఏళ్లలోనే ప్రాంతీయ స్థాయి నుంచి జాతీయ స్థాయి గుర్తింపు పొందడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ గ్రాఫ్ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

ఈ జాబితాలో ఆయనకు లభించిన 25వ స్థానం కేవలం ఒక అంకె మాత్రమే కాదు, అది ఆయన రాజకీయ చతురతకు, వ్యూహరచనకు నిదర్శనం.ఢిల్లీ రాజకీయాల్లో దశాబ్దాల అనుభవం ఉన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే (43వ స్థానం), గాంధీ కుటుంబ వారసురాలు ప్రియాంక గాంధీ (35వ స్థానం) వంటి ఉద్దండుల కంటే రేవంత్ రెడ్డి ముందు వరుసలో నిలవడం చిన్న విషయం కాదు. తన రాజకీయ గురువు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు 13వ స్థానంలో ఉండగా, ఆయన శిష్యుడిగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన రేవంత్, అనతి కాలంలోనే 25వ స్థానానికి చేరుకోవడం విశేషం. తెలంగాణ కాంగ్రెస్‌లో హేమాహేమీల వంటి సీనియర్లు ఉన్నప్పటికీ, అధిష్టానం రేవంత్ రెడ్డికే పగ్గాలు అప్పగించడం వెనుక ఉన్న నమ్మకాన్ని ఆయన వంద శాతం నిలబెట్టుకున్నారురేవంత్ రెడ్డి కేవలం ఒక ముఖ్యమంత్రిగానే కాకుండా, పార్టీని నడిపించే ఒక శక్తివంతమైన సైన్యాధ్యక్షుడిగా ఎదిగారు. కాంగ్రెస్ వంటి అంతర్గత ప్రజాస్వామ్యం, అసమ్మతి ఎక్కువ ఉన్న పార్టీలో, అందరినీ కలుపుకుపోతూ గ్రూపు రాజకీయాలకు తావులేకుండా చేయడంలో ఆయన సఫలమయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఉత్సాహపరచడం, ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తు చేయడంలో రేవంత్ స్టైల్ ప్రత్యేకం. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారు. దూకుడుగా ఉండే ప్రసంగాలు, తడబడని నడక ఆయనను యువతలో తిరుగులేని నాయకుడిగా నిలబెట్టాయి.సాధారణంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో నిరంతరం ఘర్షణ వైఖరిని అవలంబిస్తుంటారు. కానీ, రేవంత్ రెడ్డి ఇక్కడ విలక్షణమైన పంథాను అనుసరిస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సఖ్యతగా ఉంటూనే, రాజకీయంగా ఎక్కడ తగ్గాలో, ఎక్కడ నెగ్గాలో ఆయనకు బాగా తెలుసు. మోదీ సర్కార్ కూడా తెలంగాణ ప్రభుత్వానికి సానుకూలంగా స్పందిస్తుండటం రేవంత్ రెడ్డి దౌత్యనీతికి నిదర్శనం. వివాదాల కంటే అభివృద్ధి ముఖ్యం అనే ధోరణితో ఆయన కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు రాబట్టుకోవడంలో సక్సెస్ అవుతున్నారు.

ఈ పవర్ ఫుల్ పర్సన్స్ జాబితా ఒక సంకేతాన్ని స్పష్టం చేస్తోంది. భవిష్యత్తులో జాతీయ రాజకీయాల్లో, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించబోతున్నారు. దక్షిణాదిలో పార్టీని బలోపేతం చేయడమే కాకుండా, జాతీయ స్థాయిలో మోదీ వంటి బలమైన నాయకుడిని ఎదుర్కోవడంలో రేవంత్ వ్యూహాలు పార్టీకి కీలకం కానున్నాయి. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి దేశంలోనే 25వ అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా ఎదిగిన రేవంత్ రెడ్డి ప్రస్థానం, రాజకీయాల్లో పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపిస్తోంది.

# గులాబీకి భారం అవుతున్న కౌశిక్...



కరీంనగర్ మార్చి 31, కౌశిక్ రెడ్డి రాజకీయ ప్రవర్తన మొదటి నుంచి వివాదాస్పదంగానే ఉంటోంది. ఓ సారి అరికెపూడి గాంధీ ఇంటి మీదకు వెళ్లారు. ఇప్పుడు కడియంపై అదే తరహా అగౌరవం ప్రవర్తనకు పాల్పడ్డారు. నిజానికి ఈ ఇద్దరు నేతలకు.. కౌశిక్ రెడ్డికి సంబంధంలేదు. కనీసం ఆయన జిల్లా వారు కూడా కాదు. కానీ కేటీఆర్ మెప్పు పొందేందుకు కౌశిక్ రెడ్డి ఇలా చేస్తున్నారు. కేటీఆర్ కూడా కౌశిక్ రెడ్డిని ప్రోత్సహిస్తున్నారు. ఆయన రెచ్చిపోతున్నారు.రాజకీయాల్లో సిద్ధాంతపరమైన విభేదాలు, విమర్శలు సహజం. కానీ, కౌశిక్ రెడ్డి అనుసరిస్తున్న తీరు ఇందుకు భిన్నంగా ఉంది. తన జిల్లాకు సంబంధం లేని నేతలైన కడియం శ్రీహరి లేదా అరికెపూడి గాంధీ వంటి వారిని లక్ష్యంగా చేసుకుని, వారి వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగేలా ప్రవర్తించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఒక ప్రజాప్రతినిధిగా సభలో వాడకూడని భాషను వాడటం, సీనియారిటీకి కనీస మర్యాద ఇవ్వకపోవడం వల్ల ఆయన ఇమేజ్ పక్కన పెడితే, సభా గౌరవం దెబ్బతింటోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నట్లుగా, ఈ సంస్కృతిని ఇప్పుడే అదుపు చేయకపోతే భవిష్యత్తులో అసెంబ్లీ కుస్తీ పోటీలకు, భౌతిక దాడులకు వేదికగా మారే ప్రమాదం ఉందన్న ఆందోళనలో వాస్తవం లేకపోలేదు.కౌశిక్ రెడ్డి ఈ తరహా దూకుడు ప్రదర్శించడం వెనుక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మెప్పు పొందాలనే తాపత్రయం ఉంది. పార్టీలో తన ఉనికిని చాటుకోవడానికి, అధినాయకత్వం దృష్టిలో ఫైర్ బ్రాండ్ అనిపించుకోవడానికి ఆయన ఉద్దేశపూర్వకంగానే వివాదాలను కొనితెచ్చుకుంటున్నట్లు కనిపిస్తోంది. అయితే, ఇలాంటి ప్రవర్తనను కేటీఆర్ గట్టిగా వారించాల్సింది పోయి, సమర్థించడం , ప్రోత్సహించడం వల్ల కౌశిక్ రెడ్డికి తన తప్పు తెలియడం లేదు. రాజకీయాల్లో దూకుడు అవసరమే కానీ, అది ప్రత్యర్థులపై పైచేయి సాధించడానికి ఉండాలి తప్ప, అసహ్యం కలిగించేలా ఉండకూడదు.ఏ పార్టీకైనా ఇలాంటి వివాదాస్పద నేతలు కొంతకాలం మైలేజీని ఇవ్వవచ్చు కానీ, దీర్ఘకాలంలో అది పార్టీ నైతికతను దెబ్బతీస్తుంది. నిశ్శబ్దంగా ఉండే తటస్థ ఓటర్లు, విద్యావంతులు ఇలాంటి భాషను, ప్రవర్తనను అసహ్యించుకుంటారు. కౌశిక్ రెడ్డి తీరు వల్ల బీఆర్ఎస్ ఒక క్రమశిక్షణ లేని పార్టీగా ప్రజల్లో ముద్ర పడే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీని మళ్లీ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన సమయంలో, ఇలాంటి వివాదాలు అసలు చర్చను పక్కదారి పట్టించి పార్టీకి కోలుకోలేని నష్టాన్ని చేకూర్చే ప్రమాదం ఉంది.రాజకీయ నాయకుడికి ఉండాల్సిన ప్రాథమిక లక్షణం సమయం-సందర్భం తెలియడం. కౌశిక్ రెడ్డి విషయంలో ఆ పరిణతి లోపించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తన దూకుడును పార్టీ ప్రయోజనాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వాడుకుంటే అది ఆయన రాజకీయ భవిష్యత్తుకు ప్లస్ అవుతుంది. కానీ, ఇలాగే వ్యక్తిగత దాడులకు దిగుతూ, సభా మర్యాదలను కాలరాస్తే.. అది ఆయన పతనానికే కాకుండా పార్టీ ప్రతిష్టకు కూడా గొడ్డలి పెట్టుగా మారుతుంది. ఈ విషయాన్ని గుర్తుంచాల్సింది వారే.

# భారీగా తగ్గిన ఇంజనీరింగ్ అప్లికేషన్స్

హైదరాబాద్ మార్చి 31, రాష్ట్రంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఈఏపీసెట్ 2026 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఆలస్య రుసుములేకుండా ఏప్రిల్ 4తో ముగియనున్నాయి. ఈ క్రమంలో ఈసారి ఈఏపీసెట్ దరఖాస్తుల సంఖ్య తగ్గే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మార్చి 28 నాటికి ఇంజినీరింగ్‌కు 1,78,442 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 73,782 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసుకునే గడువు ఏప్రిల్ 4తో ముగుస్తుంది. అంటే మరో 6 రోజులే సమయం ఉంది. ఆ తర్వాత ఆలస్య రుసుంతో మే 2 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అయినప్పటికీ గత కొన్నేళ్ల గణాంకాలను పరిశీలిస్తే ఆ సంఖ్య 6 వేలకు మించదని తెలుస్తుంది. గత ఏడాది ఇంజినీరింగ్ విభాగానికి ఏకంగా 2.20 లక్షల దరఖాస్తులు అందాయి. ఇక అగ్రికల్చర్‌కు దాదాపు 87 వేలు వస్తాయి. మొత్తం కలిపి3.07లక్షల మంది దరఖాస్తు చేసుకు న్నారు. ఈసారి ఇంజినీరింగ్‌కు 2 లక్షలు, అగ్రికల్చర్‌కు 80 వేల మంది లోపే దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీంతో దాదాపు 30 వేల వరకు దరఖాస్తులు తక్కువగా వచ్చే అవకాశం ఉందని ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయకుమార్‌రెడ్డి తెలిపారు.గత ఏడాది ఏపీ విద్యార్థులు భారీగా దరఖాస్తు చేసుకోవడం వల్ల దరఖాస్తుల సంఖ్య పెరిగింది. ఈఏపీసెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు మే 9 నుంచి 11 వరకు జరుగుతాయి. ఇక ఆ మరుసటి రోజు నుంచే అంటే మే 12 నుంచి ఏపీ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు మొదలవుతాయి. దీంతో ఈసారి ఏపీ విద్యార్థుల సంఖ్య తగ్గింది. గత ఏడాది ఇంజినీరింగ్‌కు 17,834 మంది, అగ్రికల్చర్‌కు 2,877 మంది ఇతర రాష్ట్రాల విద్యార్థులుదరఖాస్తుచేశారు. ఈసారి ఇప్పటివరకు ఇంజినీరింగ్‌కు 8 వేలు, అగ్రికల్చర్‌కు 1400 మంది మాత్రమే దరఖాస్తు చేశారు.

ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 4, 2026.

రూ.250 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 10, 2026.

రూ.500 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 15, 2026.

రూ.2,500 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 20, 2026.

రూ.5,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 24, 2026.

రూ.10,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: మే 2, 2026 వరకు

దరఖాస్తు సవరణ: ఏప్రిల్ 6 నుంచి 8 వరకు.

అగ్రికల్చర్, ఫార్మసీ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ తేదీ: ఏప్రిల్ 23, 2026.

ఇంజినీరింగ్ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ తేదీ: ఏప్రిల్ 27, 2026.

అగ్రికల్చర్ ఓ ఫార్మసీ పరీక్ష తేదీలు: మే 4, 5 తేదీల్లో

ఇంజినీరింగ్ పరీక్ష తేదీలు: మే 9 నుంచి మే 11 వరకు.

# నందిగామ లో మాంసం విక్రయాలు బంద్

నందిగామ చందాపురం గ్రామంలో డయేరియా ప్రబలుతున్న దృష్ట్యా మున్సిపాలిటీ నిర్ణయం తీసుకుంది. నందిగామ పురపాలక సంఘం పరిధిలో ఉన్న అన్ని హోటల్స్, చికెన్ షాపుల్లో కర్రి పాయింట్స్ లో అన్ని విధాలుగా మాంసం విక్రయాలను నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేసారు. కోడి,మేక, గొర్రె , చేపలు విక్రయాలు చేయరాదని ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం నుంచి ఏప్రిల్ 8 వరకు ఈ నిషేధ ఆంక్షలు అమలులో ఉంటాయన్న మున్సిపల్ కమిషనర్ లోవరాజు తెలిపారు. .

# చినుకు కల్చరల్ సొసైటీ,తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ పి అనూహ్య రెడ్డి కి ఘన సన్మానం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** సుందరయ్య విజ్ఞాన కేంద్రం అయిలమ్మ గ్యాలరీలో కళాబంధు డాక్టర్ పి అనూహ్య రెడ్డి కి చినుకు కల్చరల్ సొసైటీ,తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ నాగార్జున యూనివర్సిటీ తో కోవిదా ఆర్ట్స్ అండ్ అకాడమీ మధ్య కళారంగ విషయమై కుదిరిన అవగాహన ఒప్పందం సందర్భంగా, ఆమెకు చినుకు కల్చరల్ కమిటీ తరపున ఈ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సన్మాన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ సాధన ప్రముఖ నాయకులు సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి కళాబందు పి అనూహ్య రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సామాజిక సేవలకు వెలకట్టలేని సేవలు అందించారని, అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్తగా టాలీవుడ్ ప్రొడ్యూసర్ గా, స్టైలిష్ గా బహుముఖ ప్రజ్ఞాశాలిగా నిలిచారని కొనియాడారు. ఆమె కళలకు చేస్తున్న సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ నాగార్జున యూనివర్సిటీ లలిత కళల అభివృద్ధికి సంరక్షణకు కోవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీతో ఒప్పందం చేసుకోవడం చాలా అరుదైన విషయమని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జానపద కళాకారుల ప్రయోజనాలను ఆ కళలను పరిరక్షించడానికి ఆమె మరింత ముందుకు వెళ్లాలని, ఈ సందర్భంలో తాను ఒక యూనివర్సిటీని తెలంగాణలో ఏర్పాటు చేయాలని,అందుకుగాను తన వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈ సభకు చినుకు కల్చరల్ సొసైటీ ఫౌండర్ రైటర్ అండ్ మోటివేటర్ పి ఎన్ మూర్తి, కవి తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షత



వహించారు. ఎన్ మూర్తి మాట్లాడుతూ కోవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ కన్న కలలు సకారం అవ్వటానికి కారణం ఆమె పట్టుదల, ఆమె సంకల్పం అని చెప్పారు. ఆమె కృషి కి చినుకు వెన్నంటి ఉంటుందని, చినుకు గురువులు కమిటీ సభ్యులు ఆమెకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైన అతిథి వర్ధన్నపేట పొన్నాల శ్రీరాములు ఆమె కృషికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూపతి వెంకటేశ్వర్లు ఆమె కృషిని ప్రశంసిస్తూ కవితను చదివి వినిపించారు.ఈ సభలో ప్రసంగించిన కళాబందు డాక్టర్ అనూహ్య రెడ్డి తాను ఏ ఏ విషయములై నాగార్జున యూనివర్సిటీ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నది వివరించారు. ఇకపై నాగార్జున యూనివర్సిటీ నిర్వహించే కళా ప్రదర్శనలను సాహిత్య పరిశోధనలు కళా సంరక్షణలో తన వంతు పాత్ర నిర్వహించి భారతీయ సనాతన సంప్రదాయ కళలను పరిరక్షించడానికి కంకణ బద్ధులై ఉన్నానని తెలియజేశారు. తన సంకల్పాన్ని నెరవేర్చడంలో కృషిచేసిన సంగీత నాట్య గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ కె గంగాధర్ , రెక్టార్ ప్రొఫెసర్ శివరాం ప్రసాద్, రిజిస్టర్ ప్రొఫెసర్ జి సింహాచలం ప్రొఫెసర్ ఎల్ ఉదయ్ కుమార్ ప్రొఫెసర్ మురళీమోహన్ ప్రొఫెసర్ మంజుల సహాయ సహకారాలు ఈ ఒప్పందం కుదరడంలో సంపూర్ణంగా సహకరించారు , వారికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలను సభ ముఖంగా తెలియజేశారు. రాబోయే కాలంలో కళాకారులకు పెన్షన్ విషయంలో, సిసిఆర్టి స్కాలర్షిప్ విషయాలలో, మన వరకు రాని అనేక ప్రభుత్వ కళా నిధులను రాబట్టడంలో కోవిదా ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ సంపూర్ణంగా కృషి చేస్తుందని తెలియజేశారు. అనంతరం కళాబంధు అనూహ్య రెడ్డిని చినుకు కల్చరల్ సొసైటీ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన గురు సన్మానంలో చినుకు కల్చరల్ సొసైటీ ప్రిన్సిపాల్ ఏ అనుదీప్తి, వర్కింగ్ ప్రిన్సిపాల్ జి లావణ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ డి రాధిక శ్రీనివాస్ కే రామలక్ష్మి పి లక్ష్మీదేవి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కే రమాదేవి, ఆశాజ్యోతి, స్వర్ణలత, సౌజన్య, వరుణ్ శర్మ తదితరులను కళాబందు డాక్టర్ పి అనూహ్య రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కోవిద ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ లోగోను ఆవిష్కరించారు.

# ప్రైవేట్ బస్సులో మంటలు..ప్రయాణికులు సురక్షితం



విజయవాడనగరంలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలో మంగళవారం భారీ ప్రమాదం తప్పింది. రావులపాలెం నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉండటంతో ఒక్కసారిగా భయాందోళనలు వ్యక్తమయ్యాయి. అయితే, డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడటంతో పెను ముప్పు తప్పినట్లయింది.రావులపాలెం నుంచి బయలుదేరిన ఈ బస్సు విజయవాడ బస్టాండ్ ఎదురుగా వెళుండగా, ఇంజిన్ భాగం నుంచి దట్టమైన పొగలు వచ్చాయి. బ్యాటరీ టెర్మినల్స్ వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ప్రయాణికులను కిందకు దించేశారు. సమాచారం అందుకున్న విజయవాడ ఫైర్ స్టేషన్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అటు అధికారులు, ఇటు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# 30 వేల ఎకరాల ల్యాండ్ ఎక్విజేషన్.. అనుకున్నంత ఈజీ కాదా

హైదరాబాద్ మార్చి 31, ముచ్చర్ల కేంద్రంగా సుమారు 30,000 ఎకరాల్లో విస్తరించనున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రకటనతో స్థానిక రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఒక రకమైన స్తబ్దత, అదే సమయంలో తీవ్రమైన ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా ఏఐ సిటీ, హెల్త్ సిటీ , నెట్ జీరో సిటీ వంటి భారీ జోన్ల ఏర్పాటు ఖరారు కావడంతో, ముచ్చర్ల చుట్టుపక్కల 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వ్యవసాయ భూముల అమ్మకాలు దాదాపుగా నిలిచిపోయాయి. అటు రైతులు తమ భూములకు భవిష్యత్తులో మరింత ధర వస్తుందని ఆగుతుండగా, ఇటు ఇన్వెస్టర్లు ప్రభుత్వ ల్యాండ్ పూలింగ్ నిబంధనలు ఎలా ఉంటాయోనని వేచి చూస్తున్నారు.ప్రభుత్వం ఇక్కడ అమరావతి తరహాలో ల్యాండ్ పూలింగ్ విధానాన్ని పరిశీలిస్తుండటం ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశమైంది. ఈ విధానంలో రైతులు లేదా యజమానుల నుంచి భూమిని తీసుకుని, దానిని అభివృద్ధి చేసిన తర్వాత కొంత భాగాన్ని తిరిగి వారికే కేటాయిస్తారు. అయితే, ఇప్పటికే అక్కడ ప్లాట్లు కొన్న ఇన్వెస్టర్లు తమ భూమి ఏ జోన్‌లోకి వెళ్తుంది? ప్రభుత్వం ఇచ్చే లేఅవుట్ ఎక్కడ ఉంటుంది? అనే గందరగోళంలో ఉన్నారు. ఈ స్పష్టత వచ్చే వరకు కొత్త రిజిస్ట్రేషన్లు చేయడం కంటే, ఉన్న భూమిని కాపాడుకోవడం మిన్న అని రియల్టర్లు భావిస్తున్నారు.ఫ్యూచర్ సిటీ ప్రభావం కేవలం ముచ్చర్లకే పరిమితం కాకుండా, కందుకూర్, యాచారం, మహేశ్వరం , ఆమనగల్ వరకు పాకింది. 20 కిలోమీటర్ల రేడియస్‌లో ఎక్కడ చూసినా ఫ్యూచర్ సిటీ కి చేరువలో ఉన్న వెంచర్ల గురించే చర్చ జరుగుతోంది. శ్రీశైలం హైవే , నాగార్జున సాగర్ హైవేలను కలిపేలా ప్రతిపాదించిన 41 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే ఈ ప్రాంతపు రూపురేఖలను మార్చబోతోంది. దీంతో ఎకరం ధర కొన్ని చోట్ల కోట్లకు చేరుకోగా, చిన్న ఇన్వెస్టర్లు మాత్రం ఇప్పుడు అడుగు పెట్టాలా వద్దా అనే సందిగ్ధంలో పడ్డారు.తెలంగాణ ప్రభుత్వం దీనిని కేవలం ఒక సిటీగా కాకుండా, భారతదేశపు మొదటి నెట్ జీరో గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్లోబల్ ఏఐ సమ్మిట్ తర్వాత అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ డేటా సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతుండటంతో భూములు ఉన్న వాళ్లు చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నారు.

# రాఘవ చుట్టూ రాజకీయం

హైదరాబాద్ మార్చి 31, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వివాదం రోజురోజుకు ముదురుతోంది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ.. అక్రమ మైనింగ్ వ్యవహారం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. దీనిపై బీఆర్ఎస్ భారీ పోరాటం చేస్తోంది. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అక్రమాలపై.. హౌస్ కమిటీ లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కారు పార్టీ డిమాండ్ చేస్తోంది. మంత్రి పొంగులేటిని తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని.. అక్రమంగా నడుస్తున్న క్రషర్ యూనిట్లను సీజ్ చేయాలని పట్టుబట్టింది బీఆర్ఎస్.రాజేంద్రనగర్ మండలం కొత్వాల్‌గూడ మానస హిల్స్ ప్రాంతంలో.. ఎలాంటి అనుమతులు లేకుండా రాఘవ కన్‌స్ట్రక్షన్స్ క్రషర్ యూనిట్లను నడుపుతోందన్నది బీఆర్ఎస్ ఆరోపణ. దీనికి పర్యావరణ అనుమతులు లేవని.. జీవో నంబర్ 111 పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో అక్రమంగా క్వారీయింగ్ చేస్తున్నారని గులాబీ పార్టీ చాలా కాలంగా ఆరోపిస్తూ వస్తోంది. క్రషర్ వ్యవహారంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులతో ఓ నిజ నిర్ధారణ కమిటీ వేసింది బీఆర్ఎస్. మానసా హిల్స్‌లోని క్రషర్ ప్రాంతాన్ని ఈ కమిటీ రెండుసార్లు సందర్శించింది కూడా ఐతే తాము ఏర్పాటు చేసిన నిజ నిర్ధారణ కమిటీ పర్యటనకు ముందే.. అక్కడున్న కంటైనర్లపై రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ పేర్లను చెరిపేసి.. సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం చేశారన్నది బీఆర్ఎస్ నేతల ఆరోపణ. ఇదే అంశాన్ని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనూ లేవనెత్తింది. ఈ అంశంపై గులాబీ పార్టీ నేతలు రెండు రోజులపాటు నిరసన తెలిపారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ క్రషర్ అక్రమ మైనింగ్‌పై చర్చకు సీరియస్‌గా పట్టుబట్టారు. నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియంను చుట్టుముట్టడంతో.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రెండు రోజులు సస్పెండ్ చేశారు.అంతకుముందు కేటీఆర్, హరీశ్ నేతృత్వంలో.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ దగ్గర ప్లకార్డులతో నిరసన తెలిపారు. దీంతో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మైనింగ్ వ్యవహారం.. రాజకీయ రచ్చకు కారణం అవుతోంది. ఐతే బీఆర్ఎస్ ఆరోపణలను.. సీఎం రేవంత్ తిప్పికొడుతున్నారు. గత 12ఏళ్లుగా జరిగిన మైనింగ్ అక్రమాలపై సీబీసీఐడీ విచారణకు ఆదేశించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన మైనింగ్ లీజుల అక్రమాలను కూడా బయటపెడతామని సవాల్ విసిరారు. అటు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధులు కూడా.. ఆరోపణలను తోసి పుచ్చారు. తాము కేవలం ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం నిబంధనల ప్రకారమే పని చేస్తున్నామని.. రాజకీయ కక్షతోనే తమపై బురద జల్లుతున్నారని అంటున్నారు.పొంగులేటి టార్గెట్‌గా బీఆర్ఎస్ చూపిస్తున్న దూకుడు.. ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది. అసలు పొంగులేటి మీద ఈ రేంజ్‌లో ఎందుకు ఫోకస్ చేస్తుందనే డిస్కషన్ నడుస్తోంది. ఐతే పొంగులేటి ఇష్యూను.. బీఆర్ఎస్ సీరియస్‌గా తీసుకోవడం వెనక బలమైన కారణం ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అనేక అవకతవకలు జరిగాయని.. వివిధ శాఖల్లో సుమారు 19 స్కామ్‌లు జరిగాయని ఆరోపిస్తున్న కారు పార్టీ.. వాటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తోంది. ఐతే వీటిలో ఒక్కదానికి కూడా ఆధారాలు లేవు. ఇలాంటి సమయంలో మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ క్రషర్ వ్యవహారం.. కారు పార్టీకి ఆయుధంగా మారింది. ఆ క్రషర్‌కు అనుమతులు లేవని చెప్పడానికి.. పలుమార్లు నోటీసులు జారీ చేయడం, జరిమానా విధించడానికి సంబంధించి పూర్తి ఆధారాలు దొరికాయ్. దీంతో ఈ వ్యవహారాన్ని అంత ఈజీగా వదలొద్దని బీఆర్ఎస్ డిసైడ్ అయిందని టాక్.మంత్రి పొంగులేటి కుటుంబసభ్యులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు ఉన్న వట్టినాగులపల్లి భూములను.. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్, హరీశ్‌రావు స్వయంగా సందర్శించారు. ఆ తర్వాత లోక్‌భవన్ వెళ్లి.. గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. మంత్రి పొంగులేటి అక్రమ క్రషర్లు నడుపుతున్నారని.. హైదరాబాద్‌లో భూకబ్జాలకు పాల్పడుతున్నారని.. ఆయనను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని కోరుతూ.. గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అటు అసెంబ్లీలో.. ఇటు బయటా.. ఇలా వదిలేదే లే అనే రేంజ్‌లో పొంగులేటిని టార్గెట్ చేస్తోంది బీఆర్ఎస్. ఈ అంశాన్ని ప్రభుత్వంపై ప్రధాన అస్త్రంగా బీఆర్ఎస్ వాడుతుంటే.. పాత ప్రభుత్వ అక్రమాలతో ముడిపెట్టి కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. దీంతో రాజకీయ రచ్చ రోజురోజుకు ముదురుతోంది.

## పట్టాలు తప్పిన మిల్క్ ట్యాంకర్ బోగి

## విజయవాడ నుండి చెన్నై, తిరుపతి రైలు మార్గం లో రైళ్ళు ఆలస్యం




నెల్లూరు జిల్లా మనుబోలు మండలం కొమ్మలపూడి రైల్వే స్టేషన్ సమీపంలో పాల ట్యాంకర్ లతో వెళుతున్న వ్యాగెన్ లు ట్రాక్ పై అదుపుతప్పి ఓ వైపుకు ఒరిగిపోయాయి. దీంతో పలు రైళ్ల రాకపోకలు కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విజయవాడ నుంచి తిరుమలకు పాలు తీసుకెళుతున్నట్టు సమాచారం. రైల్వే అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టారు.

## అంగరంగ వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి కళ్యాణం

## కన్నుల పండుగగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

కడప ఒంటిమిట్టలో శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో అత్యంత కీలకమైన ఘట్టం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా... అసౌకర్యం కలగకుండా టీటీడీ మరియు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం సాయంత్రం పండు వెన్నెలలో జరగనున్న రాములోరి కళ్యాణానికి పట్టు వస్త్రాలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ాంపతులు సమర్పించనున్నారు. జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ హెలిప్యాడ్, టిటిడి అతిథిగృహం, ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేసారు.

## చల్లపల్లి పోలీస్ వాహనంలో అగ్నిప్రమాదం

## ఎస్సై సహ మరో నలుగురికి తీవ్ర గాయాలు




నందిగామ చల్లపల్లి పోలీసు వాహనంలో అగ్ని ప్రమాదం జరిగింది. దీపావళి సందర్భంగా సీజ్ చేసిన టపాసులను తరలిస్తుండగా ఘటన చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఎస్సై సహ మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసు వాహనంలో టపాసులు ఒక్క సారిగా పేలి మంటలు చెలరేగటంతో వాహనం దగ్ధమైంది. ప్రమాదంలో డ్రైవర్ నాగరాజు , కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా, హెడ్ కానిస్టేబుల్ తేజ, ఎస్ ఐ దుర్గ వీరాంజనేయులుకు తీవ్ర గాయాలు అయ్యాయి.

## కొత్తగూడ శ్మశాన వాటిక వద్ద ఉద్రిక్తత

## శ్మశాన వాటిక తొలగింపును అడ్డుకుంటున్న స్థానికులు

## హైడ్రా, పోలీసులతో వాగ్వాదం

కొండాపూర్, మార్చి 31 : పూర్వికుల జ్ఞాపకాలను ఎలా చెరిపేస్తారంటూ కొత్తగూడ గ్రామస్థులు హిందూ శ్మశాన వాటికి వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డు విస్తరణలో భాగంగా కొత్తగూడ శ్మశాన వాటిక తొలగింపు కోసం జీహెచ్ఎంసీ, హైడ్రా బృందాలు పోలీస్ బందోబస్తు తో కూల్చివేతకు రంగం సిద్ధం చేసుకుంది. సమాచారం అందుకున్న గ్రామస్థులు శ్మశాన వాటిక వద్దకు చేసుకుని పూర్వికుల జ్ఞాపకాలను ఎలా తొలగిస్తారంటూ ఆందోళనకు దిగారు. శ్మశాన వాటికను తలగించవద్దంటూ వేడుకుంటున్నారు. కుటుంబీకులకు శ్మశానం దేవాలయంతో సమానమేనని, పూర్వికుల సమాధులను ఎలా కులుస్తారంటూ అడ్డుకుంటున్నారు.

## అస్తి పన్ను బకాయిలు

## జయలలిత ఇల్లు సీజ్

హైదరాబాద్: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి దివంగత జయలలత కు చెందిన హైదరాబాద్లోని ఇల్లు జీహెచ్ఎంసి అధికారులు సీజ్ చేశారు.నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న ఈ భవనంపై ఆస్తి పన్ను బకాయిలు ఉండటంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సుమారు రూ. 1.60 కోట్ల మేర ఆస్తి పన్ను బకాయి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ విషయంపై పలుమార్లు జయలలిత కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చినా స్పందన లేకపోవడంతో చివరికి భవనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. గతంలో ఈ భవనాన్ని వ్యాపారవేత్త విజయ్ మాల్యా లీజ్కు తీసుకున్నట్లు సమాచారం. అప్పటి నుంచి ఆస్తి పన్ను బకాయిలన్నాయని తెలిసింది.

## ఫిల్మ్ న గర్ లో సీరియల్ కిల్లర్ అరెస్ట్




హైదరాబాద్ చెవి కమ్మల కోసం వృద్ధులను హత్య చేసిన నిందితుడు డ్రైవర్ వాసును పోలీసులు అరెస్టు చేసారు. ఈ నెల 11 యాదమ్మ అనే వృద్ధురాలు మిస్సింగ్ అయింది. ఈ కేసులో వాసును అదుపులోకి తీసుకుని విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో షాకింగ్ విషయాలు నిందితుడు వాసువెల్లడించాడు. వృద్ధురాలిని నమ్మబలికి కారులో తీసుకువెళ్లి నిర్మానుష్య ప్రాంతంలో హత్య చేశానని వెల్లడించాడు. చెవికమ్మల కోసమే వృద్ధురాలు యాదమ్మను హత్య చేసినట్టు ఒప్పుకున్నాడు. విచారణలో జూబ్లీహిల్స్లో మరో వృద్ధురాలి హత్య బయటపడింది. ఆమెను కూడ చెవి కమ్మల కోసం హత్య చేసిన వాసు చెప్పాడు. నిందితుడు ఒంటరిగా ఉన్న వృద్ధులను టార్గెట్ చేస్తాడు. హత్యల తర్వాత చెవి కమ్మలను దోచుకుని పారిపోతాడు. ఈ నేపథ్యంలో ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద మృతురాలి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేసారు. మరిన్ని కేసుల్లోనూ నిందితుడి పాత్రపై అనుమానం చేస్తున్నారు పోలీసులు.

## చల్లపల్లి ఘటనపై మంత్రి వాసంశెట్టి తీవ్రగ్భ్రాంతి

విజయవాడ కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్లో సీజ్ చేసిన టపాసులు పేలిన ఘటనపై ఇంచార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించారు. చల్లపల్లి పోలీస్ స్టేషన్లో జరిగిన టపాసుల పేలుడు ఘటనపై మంత్రి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఘటనలో గాయపడిన పోలీసు సిబ్బంది, సిబ్బందికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రమాదానికి గల కారణాలను తక్షణమే తెలుసుకుని పూర్తి స్థాయి విచారణ జరపాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీస్ స్టేషన్లలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

సీజ్ చేసిన పేలుడు పదార్థాల నిల్వలో నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితిపై సమీక్షించారు. ప్రమాదానికి గురైన ప్రాంగణంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశం ఇచ్చారు. ప్రజల్లో ఎలాంటి భయం అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని స్పష్టం చేసారు. కృష్ణా జిల్లా ఎస్పీ తో ఫోన్లో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుటున్నానని మంత్రి తెలిపారు.

## ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు

## ఆకట్టుకున్న సిఐ డ్యాన్స్

కడప ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నిన్న రాత్రి జరిగిన వాహన సేవలో కడపకు చెందిన ఓ సీఐ చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. కేరళ మంగళ వాయిద్యాలు వాయిస్తున్న సమయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న కడప ఫ్యాక్షన్ జోన్ సీఐ పురుషోత్తం రాజు వాయిద్యాలకు అనుగుణంగా కలిసి డ్యాన్స్ చేసి వాయిద్య కారులను మరింత ఉత్సాహ పరిచారు.

## కొత్తగూడెం లో ఎంజీ రోడ్డు లో ఉన్న ఆదిత్య ఫ్లెక్సీ

## ఓనర్ మల్లికార్జున యాదవ్ పై దాడి

భద్రాద్రి కొత్తగూడెం శ్రీరామనవమి పురస్కరించుకొని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పోస్టర్ల గురించి ఆదిత్య ఫ్లెక్సీ కి ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. సదరు ఆదిత్య ఫ్లెక్సీ యజమాని మల్లికార్జున్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలను మాత్రమే పెడతావా.. సిపిఐ ఫ్లెక్సీలను పెట్టవా అని భయభ్రాంతులకు గురి చేస్తూ దాడి చేసారు. బాధితుడు మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ నన్ను చంపేస్తామని బెదిరించి వెళ్లారు .త్తగూడెంలో ఉన్న వ్యాపారస్తులను సిపిఐ పార్టీ చందాలు ఇవ్వకపోతే ఇదే విధంగా కొనసాగుతుందని వ్యాపారస్తులను బెదిరిస్తున్నట్టు సమాచారం. కొత్తగూడెం సిపిఐ శాసనసభ్యుడు కూనమనేని సాంబశివరావు ఏ రకమైన పరిపాలన కొత్తగూడెంలో కొనసాగిస్తున్నారు చెప్పడానికి ఈ దృశ్యాలను పట్టి అర్ధమవుతుంది... న్యాయం చేయవలసిన పోలీసులు మాత్రం తూతూ మంత్రంగా కేసులు పెట్టి వదిలేస్తునన్నారని బాధితుడు ఆరోపంచాడు.

# చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు..

## ఎస్సై సహా నలుగురికి గాయాలు



కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్ మంగళవారం ఉదయం భారీ పేలుడుతో దద్దరిల్లింది. ఈ దుర్ఘటనలో ఓ ఎస్సైతో పాటు మరో ముగ్గురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బయట నుంచి స్వాధీనం చేసుకున్న కొంత మందుగుండు సామాగ్రిని స్టేషన్‌కు తీసుకొచ్చి పరిశీలిస్తున్న సమయంలో అది అకస్మాత్తుగా పేలింది. ఆ సమయంలో విధుల్లో ఉన్న ఎస్సై, పోలీస్ వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, మరో ఇద్దరు కానిస్టేబుళ్లు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. పేలుడు తీవ్రతకు స్టేషన్ భవనం




పాక్షికంగా దెబ్బతింది. లోపల ఉన్న ఫర్నిచర్ చెల్లాచెదురుగా పడిపోగా, కిటికీ అద్దాలు పగిలిపోయాయి. స్టేషన్ ఆవరణలో నిలిపి ఉంచిన కొన్ని వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. పేలుడు శబ్దం విని చుట్టుపక్కల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే చల్లపల్లి సీఐ కేవీఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై ఆరా తీస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తుకు ఆదేశించారు.

# రొయ్యూరు గ్రామాన్ని మద్యపాన రహిత ఆదర్శ గ్రామంగా

## తీర్చిదిద్దాలిమన ఊరు మన బాధ్యత , ఎస్సై మహేష్




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 31** రొయ్యూరు మంగళవారం గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్ అధ్యక్షతన "మన ఊరు ? మన బాధ్యత" 99 రోజుల గ్రామ ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువత, గ్రామ ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. కార్యక్రమంనికి స్థానిక ఎస్ఐ మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని సూచించారు. గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోహిరు గ్రామాన్ని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దుతూ, ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చెందడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని . ఒక సీసీ కెమెరా వంద మంది



పోలీసులతో సమానమని నేరస్తులను గుర్తించడంలో అవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ మాట్లాడుతూగ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, అన్ని రంగాల్లో రోహిరును ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు. గ్రామ కమిటీ ఎన్నికఅధ్యక్షుడు అల్లంల చంటి. ఉపాధ్యక్షులు గట్టు బాలకృష్ణ. కమిటీ సభ్యులు. సోదరి గంగరాజు. బౌతు సురేష్. దుర్గం అర్జున్. కర్ణ బోయిన రాజశేఖర్. కొండ గొర్ల తిరుపతి. గాదె నర్సింలు. సోదరి రామయ్య. రాసకొండ రాకేష్. కోణం స్వామి. సుంకం రమేష్. అల్లంల మహేష్. దుర్గం లక్ష్మయ్య. గడబోయిన రంజిత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోపోలీస్ సిబ్బంది వార్డు సభ్యులు  పాల్గొన్నారు

# పుల్కల్ మండల లో కాంగ్రెస్ నాయకులు ఉన్నారా లేరా

## ఉంటే మండలంలో ఉన్న రోడ్ల విషయం మంత్రికి వివరించండి

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మండల వాహనదారులు ప్రజలు

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 31(ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలోని ముద్దాయి పేట,చౌరస్తా నుండి, జాతీయ రహదారి 161 సంగుపేట ఎక్స్ రోడ్ వరకు ఉన్నటువంటి రోడ్డు, గత 15 సంవత్సరాల నుండి గుంతల మయంగా మారి ప్రయాణికుల పాలిట మృత్యు  రహదారిగా మారింది, గత (బిఆర్ఎస్) పార్టీ నిర్లక్ష్యం వల్ల ఈ రోడ్ల విషయం పట్టించుకోలేదు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఈ రోడ్ల విషయమై నిధులు కేటాయించి, ఆగమేఘాల  మీద జెసిబిలతో, రోడ్లను తవ్వి కంకర వేసి వదిలేశారు, ఆ కంకర ద్విచక్ర వాహనదారులకు, కంకర రాళ్లు తగిలి, గాయాల పాలవుతున్నారు, అలాగే ఈ రోడ్డు వెంబడి,భారీ లోడుతో ఉన్న వాహనాలు వెళుతున్నప్పుడు, వాటి వెనుక వచ్చే డస్టు, దుమ్ము,లేవడంతో, అది కళ్ళల్లో పడి ఫ్యామిలీతో వెళ్తున్నటువంటి ద్విచక్ర వాహనదారులు, కిందపడి గాయాలపాలై ఆస్పత్రులకు లక్షలు వెచ్చించుకుంటున్నారు, పుల్కల్ మండల కేంద్రం నుండి నిత్యము జోగిపేట మార్కెట్ కు జనాలు వెళ్తూ వస్తుంటారు, ఇప్పుడు ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటే జంకుతున్న జనం, ఎన్నోసార్లు పత్రికల్లో కథనాలు వచ్చిన, స్పందించని సంబంధిత అధికారులు, పట్టించుకోని మండల రాజకీయ నాయకులు, ఇది ఇలాగే కొనసాగితే, ఈ సంగుపేట, నుండి ముద్దయిపేట, వరకు ఉన్న రోడ్డు విషయమై, మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ధర్నాలు చేయవలసి వస్తుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు, ఇప్పటికైనా పుల్కల్ మండల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, దీనికి సంబంధించిన అధికారులు, స్పందించి మంత్రి దామోదర్ రాజనర్సింహ,దృష్టికి తీసుకెళ్లి , ఈ రోడ్డును బీటీ రోడ్డు వేయవలసిందిగా స్థానిక మంత్రి దామోదర్ రాజనర్సింహను, కోరుతున్నారు.......



# రేషన్ కార్డు దారులకు గుడ్ న్యూస్: మూడు నెలల

## బియ్యం ఒకేసారిజిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 31:**మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి తెలిపారు. జిల్లాకు సంబంధించి 6,45,442 రేషన్ కార్డులలో నమోదైన 22,17,063 లబ్ధిదారులకు, ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు అవసరమైన మొత్తం 39,360,154 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలోని 6 ఎంఎల్ఎస్ (ఓబూ) పాయింట్ల ద్వారా బియ్యాన్ని ఫెయిర్ ప్రైస్ షాపులకు సరఫరా చేసి, అక్కడి నుండి లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టబడ్డాయి. లబ్ధిదారులు ఏప్రిల్ 1వ తేదీ నుండి తమకు సంబంధించిన ఫెయిర్ ప్రెస్ షాపుల ద్వారా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందవచ్చని తెలిపారు. రేషన్ కార్డు మరియు ఆధార్ వివరాలతో హాజరై బియ్యాన్ని సులభంగా పొందాలని సూచించారు. పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు అమలు చేయబడుతున్నాయి. అదేవిధంగా, ఎక్కడైనా అక్రమాలు, అదనపు వసూళ్లు లేదా ఇతర సమస్యలు తలెత్తిన పక్షంలో సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మహాలక్ష్మి పథకం ఏడాది పూర్తి290 కోట్లకు పైగా

## మహిళల ఉచిత RTC ప్రయాణం



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 31:**మహిళ RTC బస్సు ఉచిత ప్రయాణం మహా లక్ష్మి పథకం మొదటి వార్షిక సంవత్సరం పూర్తి చేసుకోవడంలో బాగంగా రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో విజయోత్సవ సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ మహా లక్ష్మి పథకం  పథకం ద్వారా ఇప్పటి వరకు 290.27 crores  మహిళ ప్రయాణికులు లబ్ధి పొందారు. ఈ కారిక్రమంలో బాగంగా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఆల్వాల్ సఖి సెంటర్ నందు జిల్లా స్టాయి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు మహిళ ప్రయాణికులను, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మరియు సమాఖ్య లీడర్స్ ని ఆహ్వానించడం జరిగింది. ఈ కారిక్రమములో మహిళ ప్రయాణికులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, సామాక్య లీడర్స్, పాల్గొని వారి యొక్క అనుభవాలను మరియు ఉచిత ప్రయాణం ద్వారా పొందుతున్న లబ్ధిని వివరించడం జరిగింది. ఈ కారిక్రమములో మహిళా, శిశు, దివ్యాంగుల ౘ వయోవృద్ధ సంక్షేమ శాఖ ఆధికారి ,  CDPO సూపర్ వైజర్స్, సఖి స్టాఫ్,  DWO  ఆఫీస్ స్టాఫ్, DCPUస్టాఫ్, మరియు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక భరోసా

## ఉచిత బస్సు ప్రయాణం వెలకట్టలేనిధి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 31** ములుగుమంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా  "మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం – ఉత్సవాలు 2026" కార్యక్రమాన్ని నిర్వహించారు  రాష్ట్రవ్యాప్తంగా 29.03.2026 నాటికి 290 కోట్ల ప్రయాణాల ద్వారా సుమారు 10 వేల కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలు ఆదా అయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ములుగు జిల్లాలో ఇప్పటి వరకు 1.90 కోట్ల ప్రయాణాల ద్వారా మహిళలు 133.25 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని స్పష్టం చేశారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం పథకాలను రూపొందిస్తుందని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని ఈ పథకం ద్వారా కూలీ పనులు చేసుకునే వారు, మధ్యతరగతి మహిళలు మరియు ఉద్యోగినులు ఎంతో లబ్ధి పొందుతున్నారని "గతంలో దూర ప్రాంతాల్లో ఉన్న బిడ్డలను చూడాలంటే ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించేవాళ్లమని, ఇప్పుడు రూపాయి ఖర్చు లేకుండా సాఫీగా ప్రయాణం




చేస్తున్నామని" ఒక లబ్ధి పొందిన మహిళ తనతో సంతోషాన్ని పంచుకుందని గుర్తు చేస్తూ. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తూ త్వరలోనే సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయనున్నట్లు 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం గర్వకారణమని, దీనివల్ల వేల కోట్ల రూపాయల ఆదా చేసుకోగలిగారని  హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని  కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో "ఇందిరా మహిళా శక్తి" పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, ఆర్టీసీ డి.ఎం. రవిచందర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక ప్రక్రియ ప్రారంభంజిల్లా యువజన మరియు

## క్రీడా అధికారి దామోదర్ రెడ్డి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 31:**తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి లోప్రవేశం కోసం VC & MD, SATG & Director, TGSS,హకీంపేట్ వారి ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ, మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహించబడును. ఈ జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని మండలాల నుండి సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొనగలరు. ఏప్రిల్ 9వ తేదీన ఎంపికలు నిర్వహించబడును. జిల్లా యువజన మరియు క్రీడా అధికారి దామోదర్ రెడ్డి ఈ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపబడతారు. జిల్లా స్థాయిలో ఎంపికైన (10 బాలురు ౘ 10 బాలికలు) రాష్ట్ర స్థాయి ఎంపికలు ఏప్రిల్ 29వ తేదీన, 2026 నిర్వహించబడును అని తెలిపారు.

# మహావీరుడి జీవితం  అందరికీ ఆదర్శప్రాయం

హైదరాబాద్ ప్రపంచానికి అహింస, సత్యం, శాంతి, దయ వంటి మహత్తర విలువలను బోధించిన భగవాన్ మహావీర్  జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి  ఎ. రేవంత్ రెడ్డి  పేర్కొన్నారు. మహావీర్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భగవాన్ మహావీర్ చూపిన మార్గం, ఆశయాలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ అహింసా మార్గంలో నడవాలని ఆకాంక్షించారు.

# జయలలిత ఇల్లు సీజ్

హైదరాబాద్, మార్చి 31 తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత జయలలితకు చెందిన హైదరాబాద్ లోని తన నివాసాన్ని అధికారులు సీజ్ చేశారు. హైదరాబద్ లోని శ్రీనగర్ కాలనీలో ఉన్న జయలలిత విల్లాకు 1.60 కోట్ల రూపాయలు ఇంటి పన్ను బకాయిలు ఉండటంతో ఉఊఓఅ అధికారులు విల్లాను సీజ్ చేసినట్లుగా తెలుస్తోంది. గత కొంత కాలంగా ఇంటి పన్ను బకాయిలు పెండింగ్ లో ఉండటం,  పలు మార్లు నోటీసులు ఇచ్చినా, ఎవరూ స్పందించకపోవడంతో జయలలికు చెందిన హైదరాబాద్ నివాసాన్నిస్వాధీనం చేసుకున్నారు. ఈ భవనం గతంలో ప్రముఖ వ్యాపారావేత్త విజయ్ మాల్య లీజుకు తీసుకున్నట్లుగా తెలుస్తోంది. విజయ్ మాల్యా లీజుకు తీసుకున్న నాటి నుండి నేటి వరకూ ఇంటి పన్ను బకాయిలు పూర్తిగా చెల్లించకపోవడంతో , పెండింగ్ బకాయిలు పేరుకుపోయినట్లుగా అధికారులు గుర్తించారు. తమిళనాడు రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన జయలలిత, ముఖ్యమంత్రిగా దశాబ్దాల పాటు తమిళనాడు ప్రజలకు సేవలందిచారు. తమిళనాడు ప్రజలు ఆమెను అమ్మ అని ఆప్యాయంగా పిలుస్తుంటారు. నేటికీ తమిళనాడులో జయలలిత క్రేజ్ తగ్గలేదు. ఆమె భౌతికంగా లేనప్పటికీ , ఆమె అభిమానులు, నాయకులు పెద్దసంఖ్యలో ఉన్నారు. తమినాడు రాజకీయాలను ప్రభావితం చేయగలిగేలా అమ్మ ఫాలోవర్స్ ఉన్నారంటే పరిస్దితి అర్ధం చేసుకోవచ్చు. తమిళనాడులో అనారోగ్యం కారణంగా జయలలిత మరణించిన నాటి నుండి ఆమె ఆస్తులపై వివదాలు కొనసాగుతూనే ఉన్నాయి. గతంలో ఆమెపై నమోదైన ఆదానికి మించి ఆస్తులున్న కేసు దేశవ్యాప్తంగా పెను దమారం రేపింది.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం

## ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు.

## .మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31 :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45,22వ డివిజన్లలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్,స్థానిక కార్పొరేటర్లు దోమల సునీత-లక్ష్మణ్,కంకణాల రోజా -శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మంచిర్యాల శుభ్రత -ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత (స్పెషల్ డ్రైవ్)కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు.ఈ సందర్భంగా సురేఖమ్మ మాట్లాడుతూ...45,22 డివిజన్లలో ఉన్న సమస్యలను ప్రజలతో మాట్లాడి తెలుసుకోవడం జరిగిందని చెప్పారు.ప్రజల మాకు డ్రైనేజీ సమస్య ఉందని చెప్పడం జరిగింది.ఈ సమస్యను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరగా డ్రైనేజీల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అన్వేష్ అధికారులు,కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# గ్రామీణ స్థాయి నుండి మొబైల్ నెట్ వర్క్ లను అభివృద్ధి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31 :** ప్రభుత్వ, ప్రైవేట్ మొబైల్ నెట్ వర్క్ లు తమ సేవలను గ్రామీణ స్థాయి నుండి విస్తరించి ప్రజలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి టెలికం కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, శ్రీనివాస్ రావు లతో కలిసి ప్రైవేట్ నెట్ వర్క్,టి-ఫైబర్ నెట్ వర్క్ ల ప్రతినిధులు,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...నెట్ వర్క్ సేవలను గ్రామీణ స్థాయిలో మరింత అభివృద్ధి చేసి నాణ్యమైన సిగ్నల్స్ అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బ్రాడ్ బ్యాండ్ సేవలను విస్తరించాలని,మొబైల్ టవర్లు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన సిగ్నల్స్ అందించాలని తెలిపారు. సమృద్ధి గ్రామపంచాయతీ,డిజిటల్ భారత్ నిధి పథకాల ఏర్పాటు కొరకు భూసేకరణ,టెలికాం మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.టెలికాం టవర్ సైట్ లకు విద్యుత్ సరఫరా విస్తరణ,ప్రభుత్వ సంస్థలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ,భారత్ నెట్‌వ్రాప్ వినియోగం అంశాలపై అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రైవేట్ నెట్వర్క్ లు టవర్ల ఏర్పాట్లు నిబంధనల ప్రకారం మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులకు హామీ ఇచ్చినట్లయితే ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిలిగుండ్ల మల్లన్న స్వామి దేవాలయం ముందు నుండి సీసీ రోడ్డు ప్రారంభించిన ఆకుల పద్మ సంజీవరెడ్డి





**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 31(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పిల్లిగుండ్ల గ్రామంలో మల్లన్న దేవస్థానం ముందుఅఅ రోడ్డు పనులు ప్రారంభించిన మన జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి ,ఉప సర్పంచ్ మల్లయ్య,గ్రామ పెద్దలు, గోపాల్, మొగులయ్య ,చంద్రయ్య, నారాయణ, ప్రజా క్షేమం కోరేయువ నాయకుడు భరత్ భూషన్ రెడ్డి, సర్దార్, తాజ్, ఖాసిం, శంకరయ్య, మల్లయ్య, శ్రీశైలం కృష్ణ, హాజి,తదితరులు పాల్గొన్నారు

# మహిళల సంక్షేమం,ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31 :** రాష్ట్రంలోని మహిళల సంక్షేమం,ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య,అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి,ఆర్ టి సి మంచిర్యాల డిపో మేనేజర్,మమజిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి అనితలతో కలిసి ఎ పి ఎం లు,డి పి ఎం లు, స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు,ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ద్వారా రాష్ట్రంలోని మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికైనా ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నగదు పొదుపు జరుగుతుంని, తద్వారా ఆ నగదును కుటుంబ పోషణ నిమిత్తం వినియోగించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని,500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 5 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రహరీ గోడ,వంటశాల, త్రాగునీరు,అదనపు గదులు ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని,నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.విద్యా సంవత్సరం ప్రారంభం రోజున స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయబడిన ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు.స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా 16 బస్సులు వస్తున్నాయని,ఆర్ టి సి సంస్థకు లీజ్ కి ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని,రాష్ట్రంలో ప్రథమంగా నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ భవన్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని,శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. మహిళను కుటుంబ పెద్దగా నిర్ధారించి అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులను మహిళల పేరిట జారీచేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు అన్ని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందే దిశగా బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని,మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.జన్నారం మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం మహిళా సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ తాను గతంలో ఎక్కడికైనా వెళ్లాలి అంటే డబ్బుల గురించి ఇబ్బందులు పడాల్సి వచ్చేదని,ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా అందించిన ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా కేంద్రానికి, బంధువుల ఇండ్లకు,పనుల నిమిత్తం వెళ్లేందుకు ఆధార్ కార్డు తీసుకొని వెళ్లడంతో ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు జైపూర్ మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యురాలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తనకు సంవత్సరానికి దాదాపు 40 వేల రూపాయలు మిగులుతున్నాయని,రోజువారి పనిమీద తమ గ్రామం నుండి మంచిర్యాలకు వెళ్లాలంటే 100 రూపాయలు ఖర్చు అయ్యేదని, నెలలో 20 సార్లకు పైగా ప్రయాణం చేయవలసి ఉంటుందని తెలిపారు.తద్వారా నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆదా అవుతుందని,పని నిమిత్తంతో పాటు బంధువుల ఇండ్లకు, దేవాలయాలకు సంతోషంగా వెళుతున్నానని,ఉచిత బస్సు ప్రయాణం ద్వారా పొదుపు అయిన డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు సంఘంలో పొదుపు పెంపొందించుకుంటున్నానని తెలిపారు.బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన లత ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తాను ఇప్పటివరకు 20 వేల రూపాయల వరకు లబ్ధి పొందానని తెలిపారు. శుభకార్యాలకు,షాపింగ్ కు, దేవాలయాలకు,పిల్లల ఆసుపత్రులకు,బంధువుల కార్యక్రమాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళ సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతతో పాటు వివిధ వ్యాపార రంగాలలో అందిస్తున్న ప్రోత్సాహంతో వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని, తద్వారా మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్లలో ఇంకుడు గుంతలు తప్పనిసరి

## జిల్లా భూగర్భజల అధికారి దివ్య జ్యోతి




వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలో భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని తమ ఇళ్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా భూగర్భ జల అధికారి డి. దివ్య జ్యోతి తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో భవిష్యత్తులో నీటి లభ్యత క్షీణించకుండా ఉండాలంటే వర్షపు నీటిని నేలలోకి చొరబడేలా చేసే ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. అలాగే రైతులు తమ పొలాల్లో వర్షపు నీరు నిల్వకు ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రస్తుతం జిల్లాలో సగటున ఐదు మీటర్ల లోతులో భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయని, ప్రస్తుతానికి ఎక్కడా తీవ్రమైన నీటి కొరత లేదని తెలిపారు. అయితే భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె చెప్పారు.కొత్తగా బోర్లు వేయించుకోవాలనుకునే వారు తప్పనిసరిగా ముందుగా అనుమతి తీసుకోవాలని సూచించారు. గృహ అవసరాలు లేదా వ్యవసాయ అవసరాల కోసం బోర్లు వేయించే ముందు భూగర్భ జల శాఖ ద్వారా సాంకేతిక పద్ధతిలో భూగర్భ జలాల స్థితిని పరిశీలించి సరైన బోర్ పాయింట్ గుర్తించి అనుమతి ఇవ్వబడుతుందని తెలిపారు. ఇలా చేయడం వల్ల బోర్‌లో నీరు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అనవసర ఖర్చులు మరియు సమస్యలు నివారించవచ్చని పేర్కొన్నారు.భూగర్భ జలాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, నీటి వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని ఆమె కోరారు. భూగర్భ జలాలపై ఎలాంటి సందేహాలు ఉన్నా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని భూగర్భ జల శాఖను నేరుగా సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.


# చోరీ ఘటనలో ఇద్దరు అరెస్టు

గుంటూరు లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఇందిరా ప్రియదర్శిని కాలనీ లో ఈ నెల 7 వ తేదీన తాళం వేసిన ఇంటిని దొంగలు దోచుకున్నఘటనలో నిందితులను పట్టుకున్నామని జిల్లా, ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ పట్టపగలు ఇంటి తాళం విరగకొట్టి బీరువా నీ బద్దలు కొట్టి 246 గ్రాముల బంగారం కొంత నగదును దోచుకున్నారు. దర్యాప్తు చేపట్టిన లాలపేట పోలీసులు... ఇమ్రాన్( 40), రషీద్ (38) ఈ దొంగతనం చేసినట్లుగా గుర్తించారు. ఇద్దరు దొంగలు ఉత్తరప్రదేశ్లోని గజియాబాద్ జిల్లాకు చెందిన వారు. వీరి దగ్గర నుంచి 246 గ్రాముల బంగారం.. 136 గ్రాముల గోల్డ్ పీసెస్. 132 చిన్న చిన్న వజ్రాలు నాలుగు లక్షల రూపాయల నగదుని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వీరిపై ఇదివరకే దొంగతనం కేసులు ఉన్నాయి బెయిల్ పై కోర్టుకు హాజరవుతూ మరల దొంగతనలకు పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్లో రాజమండ్రి, పెద్దాపురం, యానం,పరిసర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడ్డారు. దొంగతనం చేసిన డబ్బులతో సౌదీ,గోవా, ముసోరి, ప్రాంతాలకు విహారయాత్రలకు వెళుతూ ఉంటారని అయన అన్నారు.

# మణికొండ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 31 మార్చి 2026**భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు తలపెట్టిన ప్రజలతో ప్రజలకోసం కార్యక్రమములో భాగముగా ప్రజాభి ప్రాయ సేకరణ నిమిత్తం ల్యాంకో హిల్స్ దగ్గరలో గల ఎల్లమ్మ చెరువు పరిశీలనార్థం వెళ్ళడం జరిగినది. అసలుకు ప్రకృతి సిద్ధమైన గురుత్వాకర్షణ శక్తితో, జల ప్రవాహం గొలుసు కట్టు విధానంగా దుర్గం చెరువు, మల్కం చెరువు, ఖాజాగూడా చెరువు, ఎల్లమ్మ చెరువు, బుల్కాపూర్ నాలా, పందెం వాగు, ఇబ్రాహీం బాగ్ ల గుండా మూసినది లోకి చేరేవి. మణికొండ సర్వే నంబర్ 215 లో 22 ఎకరాల 26 గుంటలుగా ఉన్న మణికొండ ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాల లోనీ బఫర్ జోన్ స్థలాలు కాస్త బిల్డర్ల ఆక్రమణలకు గురయి కుంచించుకు పోయినవని, 7 వ్యవసాయ భావులు మొత్తంగా కను మరుగైనవని స్థానికులు వాపోయారు. ప్రస్తుతము ఎల్లమ్మ చెరువు కాస్తా డ్రైనేజీ మురుగు నీటితొ నిండి వున్నదని, చెరువు పారుదల అలుగు ఏమో మురుగు నీటి పారుదల పైపుగా మారడం జరిగినదని స్థానికులు తెలియ జేసినారు. సహజ సిద్ధమైన మణికొండ ఎల్లమ్మ చెరువు విషయమై హైడ్రా అధికారులు స్పందించి సర్వే చేసి హద్దు బందులు నిర్ణయించి సంబంధిత ప్రభుత్వ స్థలాలను కాపాడుతూ






ప్రజల కోరిక మేరకు సుందరీకరణ చేసిన ఎడల ఒక ఆకర్షణీయమైన స్థలముగా పేరు ప్రఖ్యాతలు పొందుతుందని కావున ఆ దిశగా ముందుకు సాగాలని స్థానికులు రామ్ రెడ్డి, రాఘవ రెడ్డి, డీ.లక్ష్మణ్ తది తరులు విన్నవించుకోవడం జరిగినది. స్థానికుల కోరిక చెల్లుబాటు కానిచో మిగిలిన చెరువు ఏక మొత్తంగా అన్యాక్రాంత మౌతుందని హెచ్చరిస్తూ వెంటనే సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం కదలి సుందరీకరణ పనులు చేపట్టాలని బి.ఆర్.ఎస్ నాయకులు సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, భాను చందర్, మహమ్మద్ ఆరిఫ్, విజయ లక్ష్మీ, సుమనళిని, రాజేంద్ర ప్రసాద్, చెరుకూరి బాలాజీ, చంద్రశేఖర్ తది తరులు డిమాండ్ చేస్తున్నారు.

# కార్మికుల హక్కుల ధర్నాకు సంఘీభావం: బి ఆర్ ఎస్ మణికొండ




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 31 మార్చి 2026**తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల హక్కులను నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని ఎస్ ఎస్ బి నియమాలను అమలు చేయాలని కార్మికులు డిమాండ్ చేయడం పూర్తిగా న్యాయ సమ్మతం కావున భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు ఇబ్రహీంబాగ్ విద్యుత్ డివిజన్ కార్యాలయము వద్ద ధర్నా చేపట్టిన కార్మికులకు సంపూర్ణ సంఘీభావం తెలుపుతూ: సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న కార్మికులను ఇంకా తాత్కాలికంగా చూడటం అన్యాయం అని సమాన పనికి సమాన వేతనం అనే సూత్రాన్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. అట్లాగే కార్మికుల భద్రత, ఉద్యోగహామీ మరియు సంక్షేమం కూడా ప్రభుత్వ కనీస బాధ్యత అందుకు పూర్తి బాధ్యత అధికారుల నిర్లక్ష్యంవల్లే కార్మికులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చింది. కార్మికుల సమస్యలను పరిష్కరించ కుండా ఆలస్యం చేయడం అంగీకార యోగ్యం కానే కాదు, కావున ప్రభుత్వం వెంటనే చర్చలు ప్రారంభించి స్పష్టమైన హామీలు ఇవ్వాలి, లేనియెడల కార్మికుల న్యాయమైన డిమాండ్లను విస్మరిస్తే పెద్ద స్థాయి ఉద్యమాలకు దారి తీస్తుంది తస్మాత్ జాగ్రత్త. ప్రజల శ్రమపై ఆధారపడి ఉన్న ప్రభుత్వానికి కార్మికుల పట్ల బాధ్యత ఉండాలి. ఇట్టి సమస్యను రాజకీయ కొణముగా కాకుండా మానవీయ దృష్టితో పరిష్కరించాలి. కార్మికుల గౌరవం కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యత భావిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని మణికొండ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



## అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం
## పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా





**ఆందోల్ నియోజవర్గం ప్రతినిధి మార్చి 31 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** జోగిపేట పట్టణంలోని జోడి లింగాల జోగినాథ స్వామి రథోత్సవ ఉత్సవాలలో భాగంగా నేడు మంగళవారం జరిగిన, శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,పాల్గొని జోగినాత స్వామికి, పూజలు చేసి, అనంతరం ఆశీస్సులు తీసుకున్నారు, ఈ కార్యక్రమంలో మంత్రి వెంబడి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# జనగణన కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలి: డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలీకేరి



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 31** ములుగుజనగణన-2027 మొదటి విడతలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని జనగణన సంచాలకులు భారతి హోలీకేరి సూచించారు.సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జనగణన, ఇండ్ల గణన, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్ల నియామకంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులందరూ పూర్తి అవగాహనతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గణన చేపట్టాలని సూచించారు.దేశంలో తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 11 నుండి జూన్ 9 వరకు ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని పేర్కొన్నారు. సన్నాహక చర్యలను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని, గణన ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలాల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేపట్టాలని, ప్రతి 300 ఇళ్లకు లేదా 750?800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించాలని తెలిపారు. హౌస్ లిస్టింగ్ బ్లాకులను సిద్ధం చేసి క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, జిల్లాలో జనగణన-2027 మొదటి విడత ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమన్వయంతో సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సూపరిండెంట్ మంజుల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## క్షౌరశాలల విద్యుత్తు బిల్లులు వసూలు చేయడం నిలిపివేయాలి, ప్రభుత్వం క్షౌరశాలల విధ్యుత్ సబ్సిడీ బిల్లు వెంటనే విడుదల చేయాలి, జంపాల రవీందర్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 31** ఈరోజు సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ విద్యుత్ శాఖ ములుగు జిల్లా అధికారికి వినతి పత్రం అందజేసిన నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ మాట్లాడుతూ,గత ప్రభుత్వ హయాంలో క్షౌరశాలలకు విద్యుత్ సబ్సిడీ అమలు చేయడం జరిగినది,దాని వలన సెలూన్ షాప్ యజమానులకు కొంత ఉపశమనం లభించింది, అదే సబ్సిడీని ఈ ప్రభుత్వం కూడా ఎక్కడా నిలిపివేయకుండా కొనసాగిస్తా ఉంది, అయినా కూడా విద్యుత్ శాఖ అధికారులు సెలూన్ షాపు యజమానులపై ఒత్తిడి చేస్తూ సబ్సిడీ బిల్లులతో మాకు ఏం సంబంధం లేదు . మొత్తం మీరే కట్టాలని సెలూన్ షాప్ నిర్వాహకులపై ఒత్తిడి చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు, ఒకవేళ ప్రభుత్వం ఆ బిల్లులు విద్యుత్తు శాఖకు ప్రభుత్వం చెల్లించని ఎడల ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి,, కానీ సెలూన్ షాపు యజమానులపై కాదు అని అన్నారు,, ప్రభుత్వం కూడా సబ్సిడీ బిల్లులు విడుదల చేసి సెలూన్ షాప్ నిర్వాహకులను ఆదుకోవాలని అన్నారు ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు సెలూన్ షాపుల వద్దకు పోయి విద్యుత్ బిల్లులు వసూలు చేయడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు, విద్యుత్ అధికారులు బిల్లు కట్టాలని వేధిస్తే జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులను సమీకరించి విద్యుత్తు శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేయవలసి వస్తుంది అని అన్నారు, అందులో భాగంగా ఈరోజు విద్యుత్ శాఖ ఎస్ ఈ,, కి నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగినది సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఎలక్ట్రిసిటీ అధికారి వెంటనే స్పందించి బిల్లులు వసూలు చేయకుండా అధికారులకు సూచన చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం ములుగు మండల అధ్యక్షులు వేల్పకొండ శరబంధం,,మురహరి రామకృష్ణ పట్టణ శాఖ అధ్యక్షులు మండల సంపత్ ఉపాధ్యక్షులు వేల్పుగొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఏటూరునాగారం డిగ్రీ కళాశాలలో సాంప్రదాయక దినోత్సవం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 31** ఏటూరునాగారంస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాంప్రదాయ దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొని భారతీయ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. రేణుక అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు మనకు వారసత్వమని, దాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆధునిక కాలంలో కూడా సంప్రదాయాలను మరువకుండా, విద్యార్థులు వాటిపట్ల గౌరవం కలిగి ఉండాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, భారతీయ విలువలను గుర్తు చేస్తాయని తెలిపారు.కల్చరల్ కన్వీనర్ కె. రమేష్ మాట్లాడుతూ, సాంప్రదాయ దినోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. సంప్రదాయ దుస్తులతో విద్యార్థులు పాల్గొనడం ఆనందకర మని, ఇది మన సంస్కృతిపట్ల ఉన్న గౌరవాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు

ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.







**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి** మార్చి 31, 2026- నిర్మల్ :-బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక ఆహ్లాదక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. ఏప్రిల్ 6న బాసర ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రానున్నందున, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన సమీక్షించారు. ముందుగా పలు నిర్మాణాలు చేపట్టబోయే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు చేసే ప్రాంతాలను చూశారు. పనుల ప్రారంభోత్సవాల ఏర్పాటుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయంలో ముఖ్యమంత్రి నిర్వహించు పూజలకు సంబంధించి వివరాలను చర్చించారు. ఆ తర్వాత దేవాలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బాసర ఆలయానికి దేశవ్యాప్తంగా ఎంతో చారిత్రాత్మక ప్రశస్తి ఉందని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి బాసర పర్యటన సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని వివరించారు. బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సకల వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ మరమ్మత్తు, నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో పుష్కరాల నిర్వహణకు సంబంధించి వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు స్వయంగా సమీక్షిస్తానని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సంబంధిత ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి పెద్దపీట: రూ. 158 కోట్లతో ఆదిలాబాద్ మున్సిపల్ బడ్జెట్ ప్రతిపాదనలు





**ఆదిలాబాదు ప్రజాబలం ప్రతినిధి** మార్చి 31, 2026 ఆదిలాబాదు:పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ వ్యయాలపై సుదీర్ఘంగా చర్చించి, మొత్తం రూ. 157.97 కోట్లతో (సుమారు రూ. 158 కోట్లు) అంచనా ఆదాయ వ్యయాలకు కౌన్సిల్ ఆమోదంతో ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పురోభివృద్ధిలో బడ్జెట్ అత్యంత కీలకమని, గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంతవరకు చేరుకున్నామో సమీక్షించుకుంటూ, కొత్త సంవత్సరానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు, అనవసర ఖర్చులను తగ్గించుకోవాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అమృత్ పథకం కాలపరిమితిని మరో ఏడాది పొడిగించినట్లు, దీని ద్వారా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, మంచినీటి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా కార్మికుల జీతాలు, వాహనాల నిర్వహణ కోసం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించినట్లు వివరించారు. గ్రీన్ బడ్జెట్ కింద మున్సిపల్ చట్టం ప్రకారం 10% నిధులను పచ్చదనం పెంచడానికి కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ గ్రాంట్లు, మున్సిపల్ సొంత ఆదాయం మధ్య సమతుల్యత పాటిస్తూ పారదర్శకమైన బడ్జెట్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ సభ్యులు బడ్జెట్ అంశాలపై చర్చించి, వార్డుల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక అమలులో వార్డు కౌన్సిలర్లు చురుకైన పాత్ర పోషించాలని, జిల్లా యంత్రాంగం తరపున మున్సిపాలిటీకి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, వార్డుల వారీగా వెనుకబడిన ప్రాంతాలు, విలీన గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. కొత్తగా విలీనమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు స్మశాన వాటికల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నామని, మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వనరులైన ఆస్తి పన్ను, నల్లా పన్ను ఖాళీ స్థలాల పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అందరి సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ రోహిత్, వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ర్యాలీ మార్గాన్ని స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర.

ర్యాలీ రూట్ మ్యాప్ పరిశీలన , అధికారులకు కీలక ఆదేశాలు

శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి.





**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** తేది: 31.03.2026. కామారెడ్డి జిల్లా మంగళవారం. .ఏప్రిల్ 02న హనుమాన్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న శోభాయాత్ర మార్గం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, IAS , జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, IPS మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు.ర్యాలీ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి పలు కీలక సూచనలు చేశారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ర్యాలీ సాగే రూట్ మ్యాప్‌ను పరిశీలించిన వారు, మార్గంలోని ప్రధాన కూడళ్ల ను సందర్శించి ట్రాఫిక్ నియంత్రణ , బందోబస్తు ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు.అనంతరం ర్యాలీ నిర్వహణ ప్రతినిధులతో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వేడుకలను క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ లు మాట్లాడుతూ, పట్టణంలోని ముఖ్య మార్గాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలు , సీసీటీవీల ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.ఇతరులకు ఇబ్బంది కలగకుండా భక్తులు , నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి ఈ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఎఖూ, ఎస్.హెచ్.ఓ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూధన్ , ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ డి.ఎన్ .సుమంత్ కు నేషనల్ లైన్స్ క్లబ్ అవార్డు...



**నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి:** నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ డి. ఎన్.సుమంత్ కు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది.మార్చి 29న జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా నేషనల్ లైన్స్ క్లబ్ వారు ఈ ఉగాది పురస్కార అవార్డులు అందజేశారు రాష్ట్రవ్యాప్తంగా పలు రంగాలలో ప్రతిభావంతులై సామాజిక సేవ చేస్తున్న వారికి ఈ అవార్డులు ప్రధానం చేయడం జరిగింది.ఈ అవార్డులకు నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ డి.ఎన్ సుమంత్ ఎంపికయ్యారు. నాగర్ కర్నూల్ జిల్లా లో ప్రథమంగా ఫిజియోథెరపీని పరిచయం చేశారు డాక్టర్ డీఎన్ సుమంత్.నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉగాది పురస్కార అవార్డుకు ఎంపిక కావటం లో సహకరించిన తెలంగాణ ఫిజియోథెరపీ వెల్ఫేర్ అసోసియేషన్, నేషనల్ లైన్స్ క్లబ్ వారికి డాక్టర్ డి. ఎన్.సుమంత్ కృతజ్ఞతలు తెలిపారు.

# మందు బాబులకు జరిమానాలు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 14 మంది.

టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చ్ 31( ప్రజాబలం ప్రతినిధి)**సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 14 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడగా వారిని పోలీసులు ఈరోజు సిరిసిల్ల కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ జయశ్రీ జరిమానాలు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు..విధించిన జరిమానాల వివరాలు.1).4 మందికి ఒక్కొక్కరికి ?5000.2).4 మందికి ఒక్కొక్కరికి ?20003).4 మందికి ఒక్కొక్కరికి ?10004).1 వ్యక్తికి ?60005).1 వ్యక్తికి ?1500,సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.అనంతరం సి.ఐ మాట్లాడుతూ....ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని,మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రులు లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడి కేసులు నమోదు అయితే, భవిష్యత్తులో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు తలెత్తవచ్చని హెచ్చరించారు.అలాగే ట్రాఫిక్ మరియు రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సి.ఐ తెలిపారు.

# మేడ్చల్ జిల్లా కోర్టులో స్పెషల్ మేజిస్ట్రేట్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 31:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జిల్లా జడ్జి యూనిట్‌లో మార్నింగ్ కోర్టులకు అధ్యక్షత వహించడానికి ఎఎఎ రెండవ తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ స్టేషన్‌లో ఒక (1) స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌లు/సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్‌ల పోస్టుకు నియామకం కోసం ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్ జడ్జి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి , కూషాయిగాడ వారు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.
రెండవ తరగతి ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్లు/ప్రత్యేక జ్యుడిషియల్ మేజిస్ట్రేట్లు వారానికి 5 రోజులు (సోమవారం నుండి శుక్రవారం వరకు) ఉదయం 7.30 నుండి 10:30 వరకు కోర్టులను నిర్వహిస్తారని, వారికి నెలకు రూ.45,000/- ఏకీకృత గౌరవ వేతనం మరియు రూ. 5000/- (ప్రయాణ భత్యం) చెల్లించబడుతుందని పేర్కొన్నారు. నియమించబడిన ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్లు/రెండవ తరగతి ప్రత్యేక జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ల పదవీకాలం ఒక సంవత్సరం ఉంటుందన్నారు. నోటిఫికేషన్ మరియు నిర్దేశిత దరఖాస్తు ఫారమ్‌ను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్టుల వెబ్‌సైట్: districts.ecourts.gov.in/medchal నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు.అర్హులైన అభ్యర్థుల నుండి అన్ని విధాలా పూర్తి చేసిన దరఖాస్తులను వాటికి జతచేసిన అనుబంధ పత్రాలతో పాటు, రెండు ప్రతులుగా ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్ జడ్జి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి , కూషాయిగాడ కార్యాలయానికి తేదీ 17.04.2026 సాయంత్రం 5.00 గంటలకల్లా లేదా అంతకు ముందుగా పంపాలన్నారు.ఈ దిగువ తెలిపిన అర్హతలు కలిగి ఉండాలని సూచించారు.తి) ప్రస్తుత ఉద్యోగి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉన్నత న్యాయ సేవ లేదా రాష్ట్ర న్యాయ సేవలో ఏదైనా పదవిని నిర్వహించి పదవీ విరమణ చేసి ఉండాలి లేదా రాజీనామా చేసి ఉండాలి, లేదాతితి) ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ మినిస్టీరియల్ సర్వీస్/తెలంగాణ జ్యుడీషియల్ మినిస్టీరియల్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌లో హెడ్ క్లర్క్ / జిల్లా మున్సిఫ్ కోర్టు సూపరింటెండెంట్ హోదాకు తక్కువ కాని పదవిని నిర్వహించి, లా డిగ్రీని కలిగి ఉన్నవారు లేదాతితితి) ఆంధ్రప్రదేశ్/తెలంగాణ హైకోర్టు సర్వీసులలో సెక్షన్ ఆఫీసర్ మరియు అంతకంటే పై స్థాయి పదవిని నిర్వహించి, లెవ్ డిగ్రీ లేదాతిల) బార్‌లో ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాకుండా ప్రాక్టీస్ చేస్తున్న మరియు 45 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రాక్టీస్ చేయని న్యాయవాది లేదాల) న్యాయశాస్త్ర పట్టా కలిగి ఉన్న లేదా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే క్రిమినల్ జ్యుడిషియల్ టెస్ట్ (భారత శిక్షా స్మృతి మరియు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌తో కూడిన పూర్తి పరీక్ష)లో ఉత్తీర్ణులైన మరియు తన సర్వీసు కాలంలో కనీసం మూడు సంవత్సరాల పాటు మేజిస్టీరియల్ అధికారాలను వినియోగించిన ఏదేని విశ్రాంత గెజిటెడ్ అధికారి.తగిన పదవీ విరమణ పొందిన న్యాయాధికారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.లతితి) 01.01.2026 నాటికి 65 సంవత్సరాల వయస్సును చేరుకోవడానికి కనీసం రెండు సంవత్సరాల సమయం ఉన్నవారు.2. అనర్హతలు: ప్రాక్టీసింగ్ అడ్వకేట్ లేదాతితి) ఏదైనా రాష్ట్ర లేదా స్థానిక అధికార సంస్థలో సభ్యుడైన వ్యక్తి, లేదా రాష్ట్ర శాసనసభ లేదా పార్లమెంటు సభ్యుడు లేదాతిల) రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం లేదా ఏదైనా స్థానిక సంస్థ కింద పదవిని నిర్వహించి, దుష్ప్రవర్తన కారణంగా సర్వీసు నుండి తొలగించబడిన లేదా తీసివేయబడిన లేదా ఏదైనా ఇతర ప్రధాన శిక్షకు లోబడి నిర్బంధంగా పదవీ విరమణ చేసిన వ్యక్తి, లేదాల) నైతిక దుష్ప్రవర్తనకు సంబంధించిన నేరానికి గాను కోర్టుచేత దోషిగా నిర్ధారించబడి, శిక్ష విధించబడిన వ్యక్తి లేదా నైతిక పతనానికి సంబంధించిన ఏదైనా నేరంపై అభియోగాలు ఎదుర్కొంటున్న మరియు విచారణలు పెండింగ్‌లో ఉన్న వ్యక్తి: లేదాలతి) దివాలా తీసిన వ్యక్తిగా లేదా విడుదల కాని దివాలాదారుగా తీర్పు పొందిన వ్యక్తి లేదా ఒక కాంట్రాక్టర్ లేదా వ్యాపారవేత్త లేదా కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం కోసం కొనసాగుతున్న కాంట్రాక్టు లేదా ఏదైనా పనిలో ఆసక్తి ఉన్న వ్యక్తి అర్హులు కారని స్పష్టం చేసారు. ఈ నోటిఫికేషన్‌కు ముందు అందిన దరఖాస్తులు/గడువు తేదీ తర్వాత అందిన దరఖాస్తులు పరిగణించబడవు.3. ప్రత్యేక మేజిస్ట్రేట్‌ల అధికారాల రద్దు:తి) నియామకంపై మరియు సేవలో ఉన్నప్పుడు, ప్రధాన న్యాయాధికారి యొక్క వ్రాతపూర్వక అనుమతి లేకుండా వరుసగా మూడు కోర్టు సిట్టింగ్‌లకు హాజరు కానట్లయితే, రెండవ తరగతి ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌లు/ప్రత్యేక న్యాయాధికా రులకు సంక్రమించిన అధికారాలను రద్దు చేయవచ్చు అని తెలిపారు. రెండవ తరగతి ప్రత్యేక మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్లు/ప్రత్యేక జ్యుడిషియల్ మేజిస్ట్రేట్లు 65 సంవత్సరాల వయస్సు వచ్చిన తర్వాత స్వయంచాలకంగా తొలగించబడతాయి .4. దరఖాస్తు మరియు ఇతర సమాచారం:తి) నియామక అధికారి ఎటువంటి కారణం చెప్పకుండా నోటిఫికేషన్‌ను రద్దు చేసే హక్కును కలిగి ఉంటారు.తితి) నియామక ప్రక్రియలో భాగంగా అభ్యర్థి చేసే ప్రయాణానికి ఎలాంటి ప్రయాణ భత్యం చెల్లించబడదని వివరించారు.

## నేడు బిజినపల్లి లో మెగా స్పెషలిస్ట్ ల వైద్య ఆరోగ్య శిబిరం.. . మండల ప్రజలు సద్వినియోగం చేసుకోండి...

### వైద్యాధికారి డాక్టర్ పి.సృజన



బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజు ల ప్రణాళికలో భాగంగా స్పెషలిస్ట్ వైద్యులచే ఉచితంగా మెగా వైద్య ఆరోగ్య శిబిరం స్పెషలిస్ట్ వైద్యులచే నిర్వహిస్తున్నట్లు వైద్యా ధికారి డాక్టర్ పి.సృజన తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిపుణులైన డాక్టర్లు గ్రామాలకు వచ్చి వైద్య శిబిరం ఏర్పాటు చేసినప్పుడు ప్రజలు నిపుణులైన వైద్యుల సలహాలు సూచనలు చికిత్సలు తీసుకొని ఆరోగ్యకరమైన జీవితం గడపాలని అన్నారు.వైద్య శిబిరం నందు స్త్రీ వైద్య నిపుణులు,చిన్న పిల్లల వైద్యని నిపుణులు, ఎముకలు /కీళ్ల వైద్య నిపుణులు,దంత వైద్యనిపుణులు,కంటి వైద్య నిపుణులు,జనరల్ ఫిజీషియన్ మొదలగు వైద్యులు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాధారణ ఆస్పత్రి నుంచి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కాబట్టి బిజినపల్లి మండల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ ప్రత్యేక శిబిరంలో రోగులకు అన్ని రకాల మూత్ర రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి అనంతరం చికిత్స అందించనున్నట్లు తెలిపారు.వివరాలకు 9490927816,9441628160 లో సంప్రదించాలన్నారు.

## షెడ్యూల్డ్ కులముల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31 :** జిల్లాలోని షెడ్యూల్ కులమునకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈ.వి.2 వీలర్ ను 90 శాతం రాయితీ,10 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 1 లక్ష రూపాయలతో 180 యూనిట్లు, ఈ.వి.త్రిచక్ర వాహనం(సరుకు రవాణా/ప్రయాణికుల రవాణా) ను 70 శాతం రాయితీ,30 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయలతో 89 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం ను 100 శాతం కార్పొరేషన్ రాయితీ కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయల నుండి 7 లక్షల రూపాయల వరకు 19 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. పశు సంవర్ధక పథకాలలో 70 శాతం కార్పొరేషన్ రాయితీ,30 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 2 లక్షల 40 వేల రూపాయలతో 96 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు.శిక్షణ కార్యక్రమాలలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ/టామ్ కామ్/ ప్రధానమంత్రి అజయ్ పథకాల క్రింద జాతీయస్థాయి శిక్షణ సంస్థల ద్వారా వేతన ఉపాధి కొరకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.అభ్యర్థులు తమ ఆధార్ కార్డు,రేషన్ కార్డు/ఆహార భద్రత కార్డు,కుల ధ్రువీకరణ పత్రం(తెలంగాణ ఏర్పడిన తర్వాత),ఆదాయ ధ్రువీకరణ పత్రం(మీ సేవ ద్వారా జారీ,వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు లోబడి),వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయసు 21-50 సంవత్సరాలు, వ్యవసాయ పథకాలకు 21-60 సంవత్సరాలు ఉండాలని తెలిపారు.శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్(రవాణా రంగ పథకాలకు), షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలు/ గిగ్ వర్కర్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పట్టాదారు పాసు పుస్తకం(సోలార్ పంపు సెట్ కోసం కనీసం 2 ఎకరాల భూమి అవసరం),బోరు బావి,నీటి లభ్యతను నిర్ధారిస్తూ గ్రామ కార్యదర్శి నుండి ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, సదరం సర్టిఫికెట్ (దివ్యాంగుల కొరకు),పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఉండాలని తెలిపారు. పాడి పశువుల పథకం కొరకు పశుగ్రాసం పెంచడానికి కనీసం 10 గుంటల సాగునీటి సౌకర్యం ఉన్న సొంత/కౌలు భూమి కలిగిన షెడ్యూల్డ్ కులముల లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 8వ తేదీ లోగా ఓ బి ఎమ్ ఎమ్ ఎస్ పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు.ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను డౌన్ లోడ్ చేసుకొని సరైన ధ్రువపత్రాలు జత చేసి సంబంధిత మండలం, మున్సిపాలిటీ కార్యాలయాలలో సమర్పించాలని,ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అమరావతి క్వాంటం వ్యాలీ దేశ భవిష్యత్తు, దేశ ప్రగతి ప్రేరకం

## అమరావతి క్వాంటం వ్యాలీ క్వాంటం హార్డ్ వేర్ ఉత్పత్తి ఎకోసిస్టం పై రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

జాతీయ క్వాంటం మిషన్ ద్వారా చేపట్టిన కార్యాచరణను ఏపీ తొలిగా అందిపుచ్చుకుని అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేసిందిగతంలో ఐటీని, ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీని ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ గా వినియోగించుకుంటున్నాం ఐటీలో నిపుణుల్ని



తయారు చేయడానికి ఇంజనీరింగ్ కాలేజీలు, ట్రిపుల్ ఐటీలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేసుకున్నాం గతంలో వేగవతంమైన టెక్నాలజీ కోసం బ్యాండ్ విడ్త్ లాంటి మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులో లేవు× జాతీయ స్థాయిలో ఈ విధానాలను తీసుకువచ్చేలా చేసి వాటిని సద్వినియోగం చేసుకున్నాం. అప్పుడు చేసిన విజన్ ఇప్పుడు ఫలితాలు ఇస్తోంది ఐటీతో పాటు ఫార్మా రంగాన్ని కూడా అందిపుచ్చుకుని జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేశాం. వంద దేశాలకు జీనోమ్ వ్యాలీలో ఉత్పత్తి అయిన వ్యాక్సీన్ ను కరోనా సమయంలో సరఫరా చేయగలిగాం గ్రీన్, క్లీన్ ఎనర్జీ దిశగానూ ఆంధ్రప్రదేశ్ ముందుకు వెళ్తోంది. ఇది గేమ్ చేంజర్ గా మారుతుంది. మైక్రో గ్రిడ్స్ ద్వారా విద్యుత్ రంగంలోనూ




పెద్ద ఎత్తున వ్యయం తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం× డేటా సెంటర్లకు కూడా గ్రీన్ ఎనర్జీనే సరఫరా చేస్తాం. స్పేస్ టెక్నాలజీ, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ జోన్స్ ఏర్పాటు చేస్తున్నాం అవేర్ ద్వారా రియల్ టైమ్ డేటాను సేకరించటం, రియల్ టైమ్ లో నిర్ణయాలు జరగాలి. సంజీవని ప్రాజెక్టుతో వ్యక్తిగత డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నాం. పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ కూడా తెచ్చాం ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమిస్ట్ లాంటి సేవలు పౌరులకు అందించాల్సి ఉంది ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ అనేది ఎప్పుడూ సఫలీకృతం అవుతుంది.



ఐటీ ద్వారా ఇప్పుడు సంపద సృష్టి జరుగుతోంది× నాలెడ్జి ఎకానమీ, సేవల రంగం పెరగటం ద్వారా దేశానికి ప్రయోజనం కలుగుతోంది. భవిష్యత్తు అంతా ఇక క్వాంటం కంప్యూటింగ్ దే. జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలను అందిపుచ్చుకుని ఏక్యూవీ ని ఏర్పాటు చేస్తున్నాం ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సహకారంతో తొలి క్వాంటం కంప్యూటర్ ను ఏపీలో ఏర్పాటు చేస్తున్నాం రాజధాని అమరావతిలో 8 టవర్లను నిర్మించి క్వాంటం టెక్నాలజీని ప్రోత్సహిస్తాం క్వాంటం కంప్యూటర్ హార్డ్ వేర్ ను దిగుమతి కాదు ఇక్కడే తయారు చేసుకోవాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నాం దేశీయంగా క్వాంటం కంప్యూటర్ ను రెండేళ్ల కాలవ్యవధిలో తయారు చేసుకోవాలని భావిస్తున్నాం. దీనికి అవసరమైన క్వాంటం పరికరాలు, టెక్నాలజీ, క్రయోజనిక్స్, అల్గారిథమ్స్ ఇలా మనమే తయారు చేసుకుందాం క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీతో అమరావతి ఇక భవిష్యత్ నగరం- అత్యుత్తమ లివబుల్ సిటీగా మారుతుంది ఇక అమరావతి అన్ స్టాపబుల్- అమెరికన్ సిలికాన్ వ్యాలీతో పోలిస్తే క్వాంటం వ్యాలీకి చాలా వేగం ఎక్కువ టెక్నాలజీని, భాగస్వామ్యాలను అందించాలని నేషనల్ క్వాంటం మిషన్ ను కోరుతున్నాం×

## డిజిటల్ ప్రపంచంలో మహిళల భద్రత

### (సి.హెచ్.ప్రతాప్)

భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో భగవంతుడిని చేరుకోవడానికి నిర్దేశించిన మార్గాలలో భక్తి మార్గం అత్యంత సులభమైనది మరియు విశిష్టమైనది. పురాణాలలో, ముఖ్యంగా శ్రీమద్భాగవతంలో ప్రహ్లాదుడు తన తండ్రి హిరణ్యకశిపుడికి వివరించినట్లుగా తొమ్మిది రకాల భక్తి మార్గాలు ఉన్నాయి. వీటినే 'నవవిధ భక్తి మార్గాలు' అని పిలుస్తారు. ఇవి భక్తుడిని లౌకిక బంధాల నుండి విముక్తం చేసి పరమాత్మ సన్నిధికి చేరుస్తాయి.మొదటిది శ్రవణం. భగవంతుని లీలలను, కథలను మరియు నామ వైభవాన్ని శ్రద్ధగా వినడం దీని ఉద్దేశ్యం. పరీక్షిత్ మహారాజు ఈ మార్గంలో మోక్షం పొందాడు. రెండవది కీర్తనం. దైవ నామాలను, గుణాలను గొంతెత్తి గానం చేయడం. నారద మహర్షి ఇందుకు నిదర్శనం. మూడవది స్మరణం. ఏ పని చేస్తున్నా మనసులో నిరంతరం భగవంతుడిని తలచుకోవడం. ప్రహ్లాదుడు ఈ మార్గానికి ఆదర్శం. నాల్గవది పాదసేవనం. ఈశ్వరుడి పాద పద్మాలను సేవించడం లేదా సృష్టిలోని సకల జీవులను దైవ స్వరూపాలుగా భావించి సేవ చేయడం. లక్ష్మీదేవి దీనికి ఉత్తమ ఉదాహరణ. ఐదవది అర్చనం. పుష్పాలు, ఫలాలతో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించడం. పృథు చక్రవర్తి ఈ మార్గంలో సిద్ధి పొందాడు.ఆరవది వందనం. అహంకారాన్ని వీడి భగవంతుడికి వినమ్రంగా నమస్కరించడం. అక్రూరుడు ఈ మార్గంలో భగవత్ దర్శనం పొందాడు. ఏడవది దాస్యం. తనను తాను భగవంతుని సేవకుడిగా భావించి, ఆయన ఆజ్ఞలను పాటించడం. హనుమంతుడు ఈ భక్తికి శిఖర సమానం. ఎనిమిదవది సఖ్యం. దైవాన్ని తన ఆప్తమిత్రుడిగా భావించి సర్వస్వం పంచుకోవడం. అర్జునుడు, సుదాముడు ఈ మార్గంలో దైవానికి అత్యంత సన్నిహితులయ్యారు. చివరిది తొమ్మిదవది ఆత్మనివేదనం. తన దేహం, ప్రాణం, బుద్ధి మరియు సమస్తాన్ని భగవంతుడికి అర్పించి శరణాగతి పొందడం. బలి చక్రవర్తి ఈ మార్గం ద్వారా అమరత్వాన్ని సాధించాడు.ఈ తొమ్మిది మార్గాలలో ఏ ఒక్కదానిని చిత్తశుద్ధితో అనుసరించినా మానవుడు తన అహాన్ని వీడి పరమాత్మలో ఐక్యం కావచ్చు. భక్తికి కులమత భేదాలు, ధనిక పేద తారతమ్యాలు లేవు. కేవలం నిర్మలమైన మనసు, నిస్వార్థమైన ప్రేమ మాత్రమే ప్రధానం. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత కోరుకునే వారికి ఈ నవవిధ భక్తి మార్గాలు ఒక దివ్యౌషధంగా పనిచేస్తాయి. భక్తి అంటే కేవలం కర్మకాండలు మాత్రమే కాదు, అది హృదయపూర్వకమైన అనుభూతి. భగవంతుడి పట్ల మనిషికి ఉండే ఆర్తి, అచంచలమైన విశ్వాసమే ఈ మార్గాల సారాంశం. మనసును దైవ చింతనలో లగ్నం చేసినప్పుడు మనిషి క్రమంగా సన్మార్గంలో పయనించి ఆధ్యాత్మిక ఉన్నతిని సాధిస్తాడు. ఈ మార్గమే మానవ జన్మకు పరిపూర్ణతను చేకూరుస్తుంది. భక్తి అనేది ఒక జీవన విధానంగా మారినప్పుడు సమాజంలో శాంతి, కరుణ వెల్లివిరుస్తాయి.

## పాదయాత్ర చేసే హనుమాన్ పండ్లు పంపిణీ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 31 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాందేనీ చిన్న వెంకటేష్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేసే హనుమాన్ స్వాములకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చైర్మన్ ఉ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు యువజన కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు, నాయకులు,మైనారిటీ నాయకులు పాల్గొనడం జరిగింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com